RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | మంగళవారం, జూన్ 2, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 43 | పేజీలు: 8 | వెల : రూ.1



**విశాఖలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటుచేయండి**


ఎయిర్ ట్రంక్ సీఈవో రాబిన్ ఖుదాతో మంత్రి నారా లోకేష్ భేటీ

# పుష్కరాల తెలంగాణ

## అష్టకష్టాల నుంచి అభివృద్ధి దాకా...

**హైదరాబాద్, జూన్1, (వాయిస్ టుడే )**

ఆదిలాబాద్ అడవుల నుంచి ఖమ్మం గుమ్మం దాకా, పాలమూరు పల్లెల నుంచి మెతుకుసీమ గడపల దాకా, ఓరుగల్లు కోటల నుంచి హైదరాబాద్ గల్లీల దాకా వినిపించిన ఆకాంక్ష తెలంగాణ. ఇందూరు, కరీంనగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల ప్రజలు అలుపెరగక పోరాడి సాధించుకున్న గడ్డ ఇది. వందల వేలమంది చావును ముద్దాడి, తమ ఊపిరిని ధారపోసి తెచ్చుకున్న స్వరాష్ట్రం త్యాగాల పునాదిపై నిర్మితమైంది. 'మా కొలువులు మాగ్గావాలె' అనే నినాదం ఉవ్వెత్తున ఎగసి, దశాబ్దాల పాటు రగులుతూనే ఉంది. ఆరు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానం చివరకు 2014 జూన్ రెండో తేదీన సఫలీకృతమై, భారతదేశపు 29వ రాష్ట్రంగా తెలంగాణ ఉద్భవించింది. ఈ సువర్ణ అధ్యాయం వెనుక దాగి ఉన్న కీలక ఘట్టాలను, మైలురాళ్లను స్మరించుకోవడం మన బాధ్యత.నిజాం పాలనలో ఉన్న ఈ ప్రాంతం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ స్టేట్‌గా భారత యూనియన్‌లో విలీనమైంది. అనంతరం 1956 నవంబర్ 1న భాషాప్రయుక్త రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఆంధ్ర రాష్ట్రంతో విలీనం చేయబడి ఆంధ్రప్రదేశ్‌లో భాగమైంది. భౌగోళిక, సంస్కృతిక వైవిధ్యం కలిగిన ఈ ప్రాంతం విలీనం కావడం వెనుక ఎన్నో ఆశలు, ఆకాంక్షలు దాగి ఉండేవి. అధికార పంపిణీలో సమతుల్యత కోసం నాటి మేధావులు పెద్ద మనుషుల ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో జనాభా నిష్పత్తి పాటించాలని, తెలంగాణలో స్థిరపడాలంటే 12 ఏళ్ల నివాస నిబంధన ఉండాలని నిర్ణయించారు. కేబినెట్‌లో 40 శాతం మంత్రి పదవులు తెలంగాణకు కేటాయించడం, ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రాంతం వారైతే ఉప ముఖ్యమంత్రి తెలంగాణ వారై ఉండాలని కచ్చితమైన షరతులు విధించారు.ఈ ఒప్పందాలు కాగితాలకే పరిమితం కావడం తెలంగాణ సమాజంలో తీవ్రమైన అసహనాన్ని, నిరసనను రేకెత్తించాయి. తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటా నిధులు పక్కదారి పట్టడం ఆందోళనలను మరింత తీవ్రతరం చేశాయి. వశిష్ట భార్గవ కమిటీ వెల్లడించిన గణాంకాల ప్రకారం 1956 నుంచి 1968 మధ్య కాలంలో రూ. 28.3 కోట్ల తెలంగాణ మిగులు నిధులు ఆంధ్రా ప్రాంతానికి మళ్లించబడ్డాయి. ముల్కీ నిబంధనలను కాలరాస్తూ 4500 మంది ఆంధ్రా ఉద్యోగులు తెలంగాణలో పని చేయడం నిరుద్యోగ యువతను ఆవేదనకు గురిచేసింది. ఈ వివక్షపై 1969లో జరిగిన తొలి దశ ఉద్యమం మర్రి చెన్నారెడ్డి సారథ్యంలో రాజకీయ రూపం దాల్చినా, అది ఆశించిన లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. ఈ వైఫల్యం తర్వాత ఉద్యమ తీవ్రత కొంతకాలం తగ్గినట్లు కనిపించినా, నిప్పురవ్వలు లోలోపల రగులుతూనే ఉన్నాయి.కొత్త శతాబ్దంలో తెలంగాణ ఆకాంక్షలు మళ్లీ ఉధృతమయ్యాయి. 2001లో కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి ప్రత్యేక రాష్ట్ర సాధనను ప్రధాన ఎజెండాగా తీసుకుంది. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో జతకట్టినప్పటికీ ఆశించిన ఫలితం రాకపోవడంతో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి టీఆర్ఎస్ వైదొలిగింది. 2006లో కేంద్ర మంత్రి పదవికి, ఎంపీ పదవికి కేసీఆర్ రాజీనామా చేసి, ఉపఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవడం ద్వారా తెలంగాణ సెంటిమెంట్‌ను మరోసారి దేశం దృష్టికి తీసుకెళ్లారు. 2008లో కూడా ఇదే ఒరవడిని కొనసాగించడం ద్వారా ఉద్యమ తీవ్రతను చాటారు. ప్రజల నాడిని పట్టుకున్న కేసీఆర్, రాజకీయ ఎత్తుగడలతో ఉద్యమాన్ని మలుపు తిప్పడంలో విజయం సాధించారు.2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఉద్యమ గమనాన్ని ఒక్కసారిగా మార్చేసింది. 'తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో' అనే నినాదం మారుమోగుతుండగా, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఈ దీక్షా ఫలితంగా 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు అప్పటి కేంద్ర హోంమంత్రి చిదంబరం ప్రకటించారు. ఆ తర్వాత సమైక్యాంధ్ర ఉద్యమాలతో పరిస్థితులు సంక్లిష్టంగా మారినా, శ్రీకృష్ణ కమిటీ నివేదిక అనంతరం రాజకీయ పరిణామాలు వేగంగా సాగాయి. చివరకు 2013 అక్టోబర్ 3న కేంద్ర మంత్రివర్గం తెలంగాణ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పార్లమెంటు వేదికగా సుదీర్ఘ చర్చల తర్వాత, 2014 ఫిబ్రవరి 18న లోక్



సభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది.మలిదశ ఉద్యమంలో ఎందరో త్యాగధనులు తమ ప్రాణాలను అర్పించారు. 2009 నవంబర్ 29 నుంచి డిసెంబర్ 3 వరకు ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది. కేసీఆర్ అరెస్ట్‌కు నిరసనగా ఎల్బీ నగర్ చౌరస్తాలో శ్రీకాంతాచారి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. మూడు రోజుల పాటు మృత్యువుతో పోరాడి డిసెంబర్ 3న అమరుడయ్యారు. మలిదశ ఉద్యమంలో తొలి అమరుడిగా చరిత్రలో నిలిచిన శ్రీకాంతాచారి త్యాగం ఎందరినో కదిలించింది. డిసెంబర్ 23న ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు వ్యతిరేకంగా సీమాంధ్రలో ఉద్యమాలు పెరగడం, అక్కడ ఎంపీలు రాజీనామా చేయడం వంటి పరిణామాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రక్రియను తాత్కాలికంగా హోల్డ్‌లో పెట్టింది. అయినప్పటికీ వెనకడుగు వేయకుండా తెలంగాణ సమాజం పోరాటాన్ని కొనసాగించింది.కాంగ్రెస్, బీజేపీ మద్దతుతో పార్లమెంటులో ఆమోదం పొందిన ఈ బిల్లుకు మార్చి 1న రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆమోద ముద్ర వేయడంతో గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. అన్ని చట్టపరమైన ప్రక్రియలు పూర్తి చేసుకుని 2014 జూన్ 2న తెలంగాణ స్వయంప్రతిపత్తి కలిగిన రాష్ట్రంగా ఆవిర్భవించింది. ఆ రోజు నుంచి నేటి వరకు తెలంగాణ ప్రజానీకం ప్రతి ఏటా జూన్ 2ను ఆవిర్భావ దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నారు. ప్రతి ఏటా అమరవీరుల స్తూపం వద్ద ముఖ్యమంత్రి నివాళులు అర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించడం ఆనవాయితీగా మారింది. ఈ ఉత్సవాలు కేవలం సంబరాలు మాత్రమే కాదు, సాధించిన ప్రగతిని సమీక్షించుకునే వేదికలు.2026 నాటికి తెలంగాణ పదకొండు ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని, పన్నెండవ ఏట అడుగుపెట్టింది. వేలాది మంది త్యాగధనుల కన్నీటి చుక్కలే నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి ప్రాణం పోశాయని, ఈ ప్రస్థానం సమున్నతమైనదని గతం చెబుతున్న సత్యం. గడిచిన కాలంలో రాష్ట్రం సాధించిన ప్రగతి, ఎదుర్కొన్న సవాళ్లు రాబోయే తరాలకు దిక్సూచిగా మారుతున్నాయి. పరిపాలనా సంస్కరణల ద్వారా 33 జిల్లాల ఏర్పాటు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధి వంటివి అద్భుతమైన మైలురాళ్లు. తెలంగాణ కీర్తిని దశదిశలా చాటిచెప్పే దిశగా రాష్ట్ర ప్రగతి నిరంతరం కొనసాగుతూనే ఉంది. ఈ స్ఫూర్తితోనే భావి తరాలు అభివృద్ధి బాటలో మరింత వేగంగా దూసుకుపోవాలని ఆకాంక్ష.



**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ శుభాకాంక్షలు**

## తెలంగాణను దేశంలో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దే: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్, జూన్ 2: తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహానేత కేసీఆర్ అహింసా మార్గంలో తెలంగాణ ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించి రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించారని కొనియాడారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో శాంతిభద్రతల పరిరక్షణ, ఆర్థిక క్రమశిక్షణ, సంక్షేమం--అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇవ్వడం వల్ల తెలంగాణ దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఎదిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి, తలసరి ఆదాయం, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, వ్యవసాయ సాగు విస్తీర్ణం, పంటల దిగుబడులు గణనీయంగా పెరిగాయని వివరించారు. గురుకుల విద్యాసంస్థల సంఖ్యను భారీగా పెంచడమే కాకుండా, కొత్త మెడికల్ కాలేజీలను స్థాపించి వైద్య విద్యకు పెద్దపీట వేశారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పడకల సంఖ్యను రెట్టింపు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఐటీ, పారిశ్రామిక రంగాల్లో తెలంగాణ విశేష పురోగతి సాధించిందని, కేసీఆర్ నాయకత్వం మరియు కేటీఆర్ కృషితో ప్రపంచ ప్రఖ్యాత బహుళజాతి సంస్థలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టాయని అన్నారు. దీంతో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించాయని చెప్పారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, కేసీఆర్ కిట్ వంటి పథకాలు దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందాయని గుర్తు చేశారు. అలాగే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం, అమరవీరుల స్మారకం, యాదాద్రి పునర్నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ ప్రత్యేకతను చాటాయని అన్నారు. హరితహారం ద్వారా రాష్ట్రంలో పచ్చదనం పెరిగిందని, కొత్త జిల్లాల్లో ఆధునిక కలెక్టరేట్లు, ఎస్పీ కార్యాలయాలు, రహదారుల అభివృద్ధి వంటి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనకు కేసీఆర్ నాయకత్వం చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.



## గ్రీన్ కార్డులు... అమెరికా యూ టర్న్...

**ముంబై, జూన్ 1, (వాయిస్ టుడే )**

ఇటీవల అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) గ్రీన్ కార్డు దరఖాస్తులకు సంబంధించిన మార్గదర్శకాల్లో మార్పులపై చేసిన ప్రకటన గందరగోళానికి దారితీసింది. అమెరికాలో ఉంటూ శాశ్వత నివాసం కోసం దరఖాస్తు చేసుకునే వలసదారులు.. ఇకపై తమ స్వదేశానికి వెళ్లి ప్రక్రియను పూర్తిచేయాల్సి ఉంటుందని తెలిపింది. దరఖాస్తులను కేసు వారీగా అధికారులు పరిశీలించి, ప్రత్యేక మినహాయింపునకు అర్హులా? కాదా? అని అంచనా వేయాలని స్పష్టం చేసింది. దీంతో వలసదారుల్లో ఆందోళన వ్యక్తం కాగా.. యూటర్న్ తీసుకుంది.అమెరికాలో వలసదారులకు శాశ్వత నివాసం హోదా కల్పించే గ్రీన్ కార్డు నిబంధనల విషయంలో డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం వెనక్కి తగ్గింది. గ్రీన్ కార్డు దరఖాస్తు ప్రక్రియను వలసదారులు

(మిగతా 2వ పేజీలో)

## సిట్ ముందుకు తెలంగాణ ఎమ్మెల్యేలు



హైదరాబాద్ జూన్ 1, (వాయిస్‌టుడే) : తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి (మహబూబ్‌నగర్), జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రత్యేక విచారణ బృందం (సిట్) ముందు విచారణకు హాజరయ్యారు. గత ప్రభుత్వ హయాంలో తమ ఫోన్లు అక్రమంగా ట్యాపింగ్‌కు గురయ్యాయని ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు గతంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా స్పందించిన సిట్ అధికారులు... సెక్షన్ 160 సీఆర్పీసీ కింద నోటీసులు జారీ చేసి, కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు వారిని పిలిపించి వివరాలను సేకరించారు.ఎన్నికల సమయంలో ఈ ఇద్దరు నేతల ఫోన్ నంబర్లు ట్యాపింగ్‌కు గురైనట్లు సిట్ అధికారులు ఇప్పటికే సాంకేతిక ఆధారాలను సేకరించినట్లు సమాచారం. వీరు చేసిన ఆరోపణలకు ప్రాతిపదిక ఏమిటి, వారి వద్ద ఉన్న ఆధారాలు, నిఘాకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించడంపైనే ప్రస్తుత విచారణలో అధికారులు ప్రధానంగా దృష్టి సారించారు.గతంలో జారీ చేసిన నోటీసులకు అనివార్య కారణాల వల్ల ఎమ్మెల్యేలు హాజరుకాలేకపోవడంతో,

(మిగతా 2వ పేజీలో)



## చివరి దశకు కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్టరింగ్

**వరంగల్, జూన్ 1, (వాయిస్ టుడే )**

తెలంగాణలో మరో చారిత్రాత్మక రైల్వే ప్రాజెక్ట్ ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. భారతీయ రైల్వేస్ చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ రోలింగ్ స్టాక్ తయారీ కేంద్రం నుండి.. రాబోయే ఐదేళ్లలో వందలాది సరికొత్త ఇంటర్‌సిటీ రైళ్లు పట్టాలెక్కబోతున్నాయి. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూలు ఉన్నతాధికారులతో కలిసి ఈ ప్రాజెక్ట్ పురోగతిని పర్యవేక్షించారు. ఇండియన్ రైల్వేస్‌లో కాజీపేట మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఒక బహుముఖ శ్రేణి ఫ్యాక్టరీగా అవతరించబోతోంది. ప్రారంభంలో భాగంగా.. ఈ ఫ్యాక్టరీ నుండి రాబోయే 5 సంవత్సరాలలో 200 అత్యాధునిక ఇంటర్‌సిటీ షటిల్ రైళ్లను తయారు చేయాలని కేంద్ర రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రైళ్లను దేశవ్యాప్తంగా ఉన్న వివిధ నగరాలు, పట్టణాల మధ్య తక్కువ దూర ప్రయాణాల కోసం మోహరించనున్నారు.ఈ సరికొత్త ఇంటర్‌సిటీ రైళ్లు దాదాపు 300 కిలోమీటర్ల పరిధిలో నడుస్తాయి. ఈ ప్రయాణంలో వీటికి ఎక్కువ స్టాపింగ్‌లు ఉంటాయి. దీనివల్ల పక్కపక్కనే ఉండే పట్టణాలు, నగరాల మధ్య నిత్యం ప్రయాణించే సామాన్యులకు ఇవి లో-కాస్ట్ 'షటిల్ సర్వీస్'లా

(మిగతా 2వ పేజీలో)

# మళ్లీ తెలంగాణ సెంటిమెంట్

**హైదరాబాద్ జూన్ 1, (వాయిస్ టుడే )**

తెలంగాణలో మరోసారి పాత ప్రాంతీయ సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగించే ప్రయత్నాలు ముమ్మరమవుతున్నాయి దశాబ్దం క్రితం నాటి ఉద్యమ కాలపు భావోద్వేగాలను మళ్లీ రగిల్చి, రాబోయే ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందడమే లక్ష్యంగా తెరవెనుక వ్యూహాలు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ప్రొఫెసర్ నాగేశ్వర్ ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై చేసిన ఒక విశ్లేషణ, దానికి ఏపీ నేతల నుంచి వచ్చిన ప్రతిస్పందనల చుట్టూ ఇప్పుడు తెలంగాణలో పెద్ద రాజకీయ వివాదమే నడుస్తోంది. దీనిని తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంగా మలిచేందుకు ఒక వర్గం గట్టి ప్రయత్నాలు చేస్తోంది.ముఖ్యంగా ఏపీ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లను టార్గెట్ చేస్తూ సాగుతున్న ఈ పరిణామాలు.. రాబోయే స్థానిక సంస్థలు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం పొలిటికల్ గ్రౌండ్ సిద్ధం చేసుకునే వ్యూహంలో భాగమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.ప్రొఫెసర్ నాగేశ్వర్ ఏపీ రాజకీయాలపై విశ్లేషణలు చేయడం ఇదేం మొదటిసారి కాదు. అయితే ఈసారి ఆయన వ్యాఖ్యలపై ఏపీ నేతలు స్పందించిన తీరును సాకుగా చూపి, కొందరు నేతలు దీనిని తెలంగాణ సమాజంపై దాడిగా చిత్రీకరిస్తున్నారు. ఏపీ నేతలు తెలంగాణ మేధావులను, వ్యక్తులను గౌరవించడం లేదనే భావనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం ద్వారా పాత సెంటిమెంట్‌ను రగిల్చవచ్చని భావిస్తున్నారు.ఈ వివాదంలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు నేరుగా మైకుల ముందుకు వచ్చి మాట్లాడకపోయినప్పటికీ, ఆ పార్టీ సోషల్ మీడియా విభాగాలు మాత్రం అత్యంత దూకుడుగా వ్యవహరిస్తున్నాయి. పవన్ కల్యాణ్ గతంలో తెలంగాణపై చేసిన వ్యాఖ్యలను, చంద్రబాబు పాత రాజకీయాలను తవ్వి తీస్తూ రీల్స్, పోస్టులతో హోరెత్తిస్తున్నారు. నేరుగా విమర్శిస్తే ప్రజల్లో వచ్చే నెగెటివ్ ఇంపాక్ట్‌ను నివారించేందుకు, సోషల్ మీడియా ద్వారా సెంటిమెంట్ మంటను రాజేసే బాధ్యతను కింది స్థాయి కేడర్‌కు అప్పగించినట్లు స్పష్టమవుతోంది.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేసి, టీడీపీ సానుభూతిపరులకు, సెటిలర్లకు దగ్గరయ్యే ప్రయత్నం చేశారు. దీనికి విరుగుడుగా ఇప్పుడు విపక్షాలు నాగేశ్వర్ ఇష్యూను చేతుల్లోకి తీసుకున్నాయి. తెలంగాణ గడ్డపై ఏపీ నేతల పెత్తనం ఏంటి? అనే పాత నినాదాన్ని మళ్లీ తెరపైకి తెస్తూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఏపీ ప్రయోజనాల పరిరక్షకుడిగా, ఏపీ నేతలకు లొంగిపోయిన సర్కార్‌గా ముద్ర వేసే ప్రయత్నం జరుగుతోంది.ముఖ్యంగా పవన్ కల్యాణ్‌ను వ్యక్తిగతంగా దూషించడం ద్వారా ఆయన అభిమానులను రెచ్చగొట్టి, తద్వారా వచ్చే ఘర్షణ వాతావరణాన్ని రాజకీయంగా వాడుకోవాలనేది ఈ 'షాడో పాలిటిక్స్' అసలు ప్లాన్ అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.





గ్రేటర్ హైదరాబాద్‌లోని సెటిలర్ల ఓటు బ్యాంకును చీల్చడం లేదా ప్రభావితం చేయడమే దీని వెనుక ఉన్న బలమైన వ్యూహం. దశాబ్దం క్రితం ఉన్నంత తీవ్రస్థాయిలో ఇప్పుడు సెంటిమెంట్ రాజకీయాలు పనిచేస్తాయా అనేది పెద్ద సందేహమే. గత పదేళ్లలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు పెరిగాయి. రెండు రాష్ట్రాల ప్రజల మధ్య వ్యాపార, వాణిజ్య లావాదేవీలు విడదీయలేని విధంగా ముడిపడి ఉన్నాయి. నేటి తెలంగాణ యువత కేవలం సెంటిమెంట్ వైపు కాకుండా ఉద్యోగాలు, ఐటీ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు మరియు సంక్షేమం గురించి ఆలోచిస్తోంది. కేవలం వ్యక్తుల మధ్య జరిగే మాటల యుద్ధాన్ని ప్రాంతీయ పోరాటంగా మార్చాలని చూస్తున్న రాజకీయ శక్తుల ఉద్దేశాన్ని సామాన్య ప్రజలు సైతం గమనిస్తున్నారు. ఏపీ రాజకీయాలపై నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలకు సమాధానం అక్కడి నుంచే రావాలి కానీ, దానిని తెలంగాణ సమస్యగా మార్చడం అంటే అభివృద్ధి అజెండా నుంచి ప్రజల దృష్టిని మళ్లించడమే అవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఈ పవన్-బాబు టార్గెట్ పాలిటిక్స్ రాబోయే రోజుల్లో మరింత ముదిరే అవకాశం ఉంది. అయితే, ప్రజలు వాస్తవాలను గ్రహిస్తున్న తరుణంలో.. కేవలం సెంటిమెంట్‌ను నమ్ముకుని చేసే ఈ కృత్రిమ రాజకీయాలు ఎంతవరకు ఫలిస్తాయో కాలమే నిర్ణయించాలి.

# విశాఖలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటుచేయండి

## ఎయిర్ ట్రంక్ సీఈవో
## రాబిన్ ఖుదాతో మంత్రి నారా లోకేష్ భేటీ

ముంబయి: ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో డేటా సెంటర్లను నిర్వహిస్తున్న ప్రఖ్యాత హైపర్ స్కేల్ డేటా సంస్థ ఎయిర్ ట్రంక్ సీఈవో రాబిన్ ఖుదాతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబాయిలో సమావేశమయ్యారు. ఆసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్, ఆస్ట్రేలియా, జపాన్, మలేషియా, హాంకాంగ్, సింగపూర్ లలో ఎయిర్ ట్రంక్ భారీ డేటా సెంటర్లను నిర్మించి నిర్వహిస్తోంది. ఈ భేటీలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ...ఏఐ, డేటా హైపర్‌స్కేల్ హబ్‌గా వైజాగ్ ఆవిర్భవిస్తోంది. గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ ఏఐ డేటా సెంటర్, అదానీకనెక్స్ ఇతర ప్రధాన ప్రాజెక్టులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయి. డేటా సెంటర్ల ఏర్పాటుకు అన్నివిధాలా అనుకూలతలు కలిగిన విశాఖపట్నం డేటా సెంటర్ హబ్ గా వేగంగా అభివృద్ధి చెందుతోంది. విశాఖ నగరంలో 6 గిగావాట్ల డేటా సెంటర్లను ఏర్పాటుచేయాలన్నది మా లక్ష్యం. మల్టీ-గిగావాట్ ఏఐ మౌలిక సదుపాయాలు, సంపూర్ణ ఎకోసిస్టమ్ అభివృద్ధిపై మేం దృష్టిసారించాం. ఎయిర్ ట్రంక్ ఫ్యూచర్ క్యాంపస్ ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో మరే ఇతర ప్రాంతాల్లో లేని కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు మావద్ద అందుబాటులో ఉన్నాయి. డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ కోసం రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు కూడా సిద్ధమవుతున్నాయి. ఏపీలో ఎయిర్ ట్రంక్ పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి లోకేష్ కోరారు. ఎయిర్‌ట్రంక్‌తో సంబంధాలను పునరుద్ధరణ, భారతదేశంలో తదుపరి దశ విస్తరణ, ూ×- హైపర్‌స్కేల్ మౌలిక సదుపాయాలు, ఆంధ్రప్రదేశ్‌ను ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా నిలిపే అంశంపై మంత్రి లోకేష్ చర్చించారు. రాబిన్ ఖుదా స్పందిస్తూ...ఎయిర్‌ట్రంక్ ఇండియా ప్రణాళికలు, మినా క్లౌడ్‌ఇన్‌ఫ్రాను స్వాధీనం చేసుకున్న తర్వాత దాని ఏకీకరణ, భారతదేశంలో ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులు, విస్తరణ రోడ్‌మ్యాప్, కీలక కస్టమర్ సేవలు, హైపర్‌స్కేలర్ అవసరాలపై చర్చించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. భారతదేశంలో అగ్రగామి ఏఐ, హైపర్ స్కేల్ డేటా సెంటర్ హబ్ గా అవతరించాలన్న ఆంధ్రప్రదేశ్ దార్శనికతపై గత ఏడాది అక్టోబర్ లో మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా తొలిసారి రాబిన్ ఖుదాతో అక్కడ సమావేశమయ్యారు. ఆ తర్వాత భారతదేశంలో విస్తరణ గురించి ఎయిర్ ట్రంక్ బృందం ఆంధ్రప్రదేశ్ ఉన్నతాధికారులతో పలుమార్లు చర్చలు జరిపింది. భారతదేశంలో ఒక ప్లాట్ ఫాం ఏర్పాటుచేశాక విస్తరణపై నిర్ణయం తీసుకుంటామని ఎయిర్ ట్రంక్ బృందం తెలిపింది. ఏప్రిల్ 2026లో ఎయిర్‌ట్రంక్ అధికారికంగా భారతదేశంలోకి ప్రవేశించింది. ముంబయి, చెన్నై,



హైదరాబాద్‌లలో ప్రాజెక్టులు కలిగి, సుమారు 600 మెగావాట్ల సామర్థ్యంతో ప్రణాళికాబద్ధమైన పైప్‌లైన్‌తోపాటు, బ్లాక్‌స్టోన్ మద్దతు గల డేటా సెంటర్ ప్లాట్‌ఫామ్ లుమినా క్లౌడ్‌ఇన్‌ఫ్రాను ఎయిర్ ట్రంక్ టేకోవర్ చేసింది. ఈ స్వాధీనం ఎయిర్‌ట్రంక్‌కు తక్షణ కార్యకలాపాల స్థావరాన్ని అందిస్తుంది. ఎయిర్ ట్రంక్ ఆసియా పసిఫిక్ వ్యూహంలో భాగంగా భారతదేశాన్ని ఒక ప్రధాన వృద్ధి మార్కెట్‌గా ఆ సంస్థ గుర్తించింది. ఎయిర్‌ట్రంక్‌తో సంబంధాలను పునరుద్ధరణ, భారతదేశంలో తదుపరి దశ విస్తరణ, ూ×- హైపర్‌స్కేల్ మౌలిక సదుపాయాలు, ఆంధ్రప్రదేశ్‌ను ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా నిలిపే అంశంపై మంత్రి లోకేష్... రాబిన్ ఖుదాతో చర్చించారు. ఎయిర్ ట్రంక్ ఆసియా పసిఫిక్ వ్యూహంలో భాగంగా భారతదేశాన్ని ఒక ప్రధాన వృద్ధి మార్కెట్‌గా ఆ సంస్థ గుర్తించింది.



# పవన్ కళ్యాణ్‌కు కవిత కౌంటర్

హైదరాబాద్ : ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత కౌంటరిచ్చారు. రాజధాని కట్టుకునే చేతకాదు కానీ, తెలంగాణలో నవనిర్మాణం చేస్తారా అని నిలదీసారు. రాష్ట్రం విడిపోయింది.. కానీ, ప్రజలు విడిపోలే.. ప్రజల మధ్య చిచ్చుపెట్టొద్దు. లేనిపోని పెత్తనాలు చేయాలనుకుంటే ఊరుకునేది ఉండదని ఆమె హెచ్చరించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి . ఏపీ రాజకీయ నాయకులకు ఏజెంట్. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏపీ నాయకుల్లో భయం ఉండేది. ఇప్పుడు హద్దులు మీరి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. ఎక్కడపడితే అక్కడ ఆంధ్రావాళ్ల విగ్రహాలు పెడుతున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత విగ్రహాలు కూల్చి ఏపీకి పార్సిల్ చేస్తాం. రావచ్చు.. పోవచ్చు, రొయ్యలు అమ్ముకోవచ్చు, షూటింగ్ లు చేసుకుని పోవచ్చు. సెక్రటేరియట్ లో ఏపీ నేతలు చక్రం తిప్పుతామంటే ఊరుకోమని అన్నారు.



# తెలంగాణ ప్రజలకు పవన్ క్షమాపణ చెప్పాలి

హైదరాబాద్, జూన్ 1, (వాయిస్ టుడే ) : హైదరాబాద్‌లో జనసేన అధినేత, ఏపీ పవన్ కల్యాణ్ నిర్వహించ తలపెట్టిన 'నవనిర్మాణ సభ'పై తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాతే ఇక్కడ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును గతంలో పవన్ కల్యాణ్ తీవ్రంగా వ్యతిరేకించారని మంత్రి పొన్నం గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం ముట్టలేదని పవన్ చెప్పిన విషయాలను ప్రస్తావిస్తూ... అసలు ఏ నైతిక హక్కుతో ఆయన హైదరాబాద్‌లో ఇంత పెద్ద బహిరంగ సభను నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. "తెలంగాణ దృష్టి పడితే కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోతాయి" అంటూ గతంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, భావాలను తీవ్రంగా గాయపరిచాయని పొన్నం మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై పవన్ సమాధానం చెప్పి తీరాలన్నారు. తెలంగాణలో రాజకీయ ప్రయోజనాల కోసం, ఇక్కడి ప్రజల మధ్య విభేదాలు సృష్టించి ద్వేషాన్ని నింపేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీని వెనుక బీజేపీతో పవన్‌కు ఉన్న 'తెరవెనుక ఒప్పందం' స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.ఈ సభ నిజంగా అభివృద్ధి కోసమే అయితే గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో పెట్టుకోవచ్చు కదా... కేవలం హైదరాబాద్‌లోనే ఎందుకు పెడుతున్నారని మంత్రి ప్రశ్నించారు. ఏపీ ప్రజలు పవన్‌కు బాధ్యతాయుతమైన పదవి ఇచ్చారని, తెలంగాణ రాజకీయాల్లో జోక్యం చేసుకోకుండా... వైజాగ్ స్టీల్ ప్లాంట్ వంటి ఆంధ్రప్రదేశ్ సమస్యలపై దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు. పవన్ గనుక క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ ప్రజలు ఈ సభను తీవ్రంగా వ్యతిరేకిస్తారని హెచ్చరించారు

# గ్రీన్ కార్డులు... అమెరికా యూ టర్న్

తమ స్వదేశంలో చేసుకోవాల్సి ఉంటుందని ఇటీవల అమెరికా చేసిన ప్రకటన గందరగోళానికి దారితీసిన విషయం తెలిసిందే. అయితే, పాత విధానం ప్రకారం అమెరికాను విడిచి వెళ్లాల్సిన అవసరం లేదని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ ప్రకటించినట్టు అంతర్జాతీయ మీడియా కథనాలను వెలువరించింది.ఇదేమీ విస్తృతస్థాయి విధాన మార్పులు కాదని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం వివరణ ఇచ్చింది. గ్రీన్‌కార్డు దరఖాస్తుదారుడు అమెరికాలో ఉండి పూర్తిచేయాలా? స్వదేశానికి వెళ్లాలా? అనేది ఇమిగ్రేషన్ అధికారి నిర్ణయిస్తారని పేర్కొంది. ఈ నిబంధన చాలాకాలం నుంచి అమల్లో ఉందని తెలిపింది. మే 21న ఇచ్చిన మార్గదర్శకాల ఉద్దేశం ఇమిగ్రేషన్ అధికారులకు ఆ విచక్షణాధికారాన్ని గుర్తుచేయడం తప్పా కొత్తదేమీ కాదని డీహెచ్ఎస్ ప్రతినిధి పేర్కొన్నారు. గ్రీన్ కార్డు కోసం వలసదారుల దరఖాస్తుల పరిశీలన జరుగుతున్నప్పుడు కూడా వారు అమెరికాలో ఉండేందుకు అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. తాజా ప్రకటనతో అమెరికాలో శాశ్వత నివాసం కోసం దరఖాస్తు చేసుకున్న భారతీయులకు భారీ ఊరట లభించినట్టయ్యింది. అమెరికాలో నివసిస్తున్న విదేశీయుల్లో చైనా (52 లక్షలు) తర్వాతి స్థానం భారతీయులదే.వీసా గడువు ముగిసినా దేశంలోనే ఉండిపోవడం లేదా ఇమిగ్రేషన్‌కు సంబంధించిన ఇతర అంశాలను మాత్రం తాము పరిగణనలోకి తీసుకుంటామని సూచనప్రాయంగా తెలిపింది. హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ వివరణ ఇచ్చినప్పటికీ.. గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తుచేసిన వలసదారులు ఎటువంటి పరిస్థితుల్లో అమెరికాను విడిచి వెళ్లాల్సిన అవసరం ఉంటుందనేది మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో వలసదారుల్లో పలు ప్రశ్నలు మిగిలేఉన్నాయి.గతవారం వెలువరించిన మార్గదర్శకాలపై ఆ శాఖలోని కొంతమంది అధికారులు కూడా వాటి పరిధిపై అనిశ్చితితో ఉన్నారని సమాచారం. ది న్యూయార్క్ టైమ్స్ ప్రకారం.. వైట్ హౌస్‌కు చెందిన ఒక సీనియర్ అధికారి ఈ చర్యను వలసల వ్యూహంలో ఒక ముఖ్యమైన మార్పుగా కాకుండా, ఒక సాధారణ పరిపాలనాపరమైన విషయంగా అభివర్ణించారు.

# సిట్ ముందుకు తెలంగాణ ఎమ్మెల్యేలు

సిట్ మరోసారి తాజా నోటీసులు ఇచ్చి పిలిపించింది. ఈ విచారణ సందర్భంగా అధికారులు సేకరించిన సాక్ష్యాలను వారి ముందుంచి, వారి స్టేట్‌మెంట్లను రికార్డ్ చేశారు. రాజకీయ ప్రత్యర్థులపై నిఘా పెట్టేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేసిందంటూ ప్రతిపక్ష నేతలు ఆరోపించడంతో ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో ఒక పెద్ద సంచలనంగా మారింది.

**రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానా**

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం.. ప్రతిపక్షాలు సహా చాలా మంది ఫోన్లను ట్యాప్ చేయించిందని.. ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఈ ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై కేసు నమోదు చేసి.. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) దర్యాప్తు చేయిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో చాలా మందిని అరెస్ట్ చేయగా.. హరీష్ రావు, కేటీఆర్, సంతోష్ రావు సహా మరికొంతమందిని విచారణ జరిపారు. ఈ క్రమంలోనే రాజకీయంగా కూడా ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు.. తీవ్ర దుమారం రేపుతోంది.సీఎల్పీ మీడియా హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి .. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మాట్లాడుతూ.. తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో తన ఫోన్ మాత్రమే కాకుండా తన తల్లి, భార్య ఫోన్ నంబర్లను కూడా ట్యాప్ చేసినట్లు సంచలన ఆరోపణలు చేశారు. మీ భర్తతో మాట్లాడే విషయాలను వేరే వాళ్లు వింటే మీకు ఎలా ఉంటుంది అంటూ ఆయన నిలదీశారు తన తల్లి కూడా పెద్ద రాజకీయ కుటుంబం నుంచి వచ్చారని చెప్పిన అనిరుధ్ రెడ్డి.. తన, తన కుటుంబ సభ్యుల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడం తీవ్ర బాధాకరమని పేర్కొన్నారు.ఇక ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో తమ ఫ్యామిలీపై తీవ్ర ప్రభావం పడిందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికి వెళ్తే తన భార్య తనను తిడుతోందని పేర్కొన్నారు. తన వల్లే ఆమె ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని తన భార్య అడుగుతోందని.. ఆమెకు తాను ఏం సమాధానం చెప్పలేకపోతున్నా అంటూ వాపోయారు. తాను రాజకీయాల్లోకి రావడం వల్లే ఇలాంటి పరిస్థితులు తన కుటుంబం ఎదుర్కోవాల్సి వస్తోందని అనిరుధ్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.తాను వ్యాపారాలు చేసుకుంటూ ఉంటేనే బాగుండేదని.. రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానా అని ఇప్పుడు తాను ఆలోచిస్తున్నట్లు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక రాష్ట్రంలో పెను సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బాధ్యులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కచ్చితంగా చర్యలు తీసుకుంటారనే నమ్మకం తనకు ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అనిరుధ్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి



# చివరి దశకు కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్

ఉపయోగపడతాయి. పక్క ఊర్లకు వెళ్లి చదువుకునే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే రోజువారీ కూలీలు, వ్యాపారులు, వైద్య అవసరాల కోసం సిటీలకు వెళ్లే సామాన్య ప్రజలకు ఇది అత్యంత చౌకైన, సురక్షితమైన ప్రత్యామ్నాయంగా మారబోతోంది. ఈ రైళ్లు అందుబాటులోకి రావడం వల్ల ప్రస్తుతం రోడ్లపై బస్సులు, సొంత వాహనాల్లో ప్రయాణించే భారీ లోకల్ ట్రాఫిక్ అంతా రైల్వే వైపు మళ్లుతుందని అంచనా వేస్తున్నారు.

**స్పీడ్ -- కోచ్ కాన్ఫిగరేషన్:** ఈ ఇంటర్‌సిటీ రైళ్లు గంటకు 130 కిలోమీటర్ల గరిష్ట వేగంతో దూసుకెళ్లేలా డిజైన్ చేస్తున్నారు. ప్రతి రైలులో 20 కోచ్‌లు ఉంటాయి.

**జెర్క్ ఫ్రీ టెక్నాలజీ:** రైలు ఆగినప్పుడు లేదా స్టార్ట్ అయినప్పుడు ఎలాంటి జర్క్ ఇవ్వకుండా ఉండేలా అత్యాధునిక జెర్క్ ఫ్రీ కప్లర్లు, బోగీలను అమర్చుతున్నారు. దీనివల్ల ప్రయాణం ఎంతో స్మూత్‌గా సాగుతుంది.

**సౌకర్యాలు:** ప్రయాణికుల రక్షణ కోసం ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్ సిస్టమ్, మెరుగైన వెంటిలేషన్, ప్రతి కోచ్‌కి ఇరువైపులా రెండు టాయిలెట్లు ఉంటాయి.

**పర్యావరణానికి మేలు.. కరెంట్ పుట్టించే రీజనరేటివ్ బ్రేకింగ్**

ఈ రైళ్లలో ఉన్న మరో మైండ్ బ్లోయింగ్ ఫీచర్.. రీజనరేటివ్ బ్రేకింగ్ సిస్టమ్. ఈ టెక్నాలజీ వల్ల రైలుకు బ్రేకులు వేసిన ప్రతిసారీ.. అది ఒక ఎలక్ట్రిసిటీ జనరేటర్‌గా మారి విద్యార్థుత్ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. అలా తయారైన కరెంట్‌ను తిరిగి పవర్ గ్రిడ్‌కే సరఫరా చేస్తుంది. దీనివల్ల ఇవి అత్యంత విద్యుత్ సామర్థ్యం కలిగినవిగా, పర్యావరణహితమైనవిగా మారుతాయి. రోడ్డు రవాణా గాలితో పోలిస్తే కార్బన్ ఉద్గారాలు చాలా తక్కువగా ఉంటాయి

# వర్షాకాలానికి ముందే 132వ డివిజన్‌లోని దెబ్బతిన్న రోడ్లకు తక్షణ మరమ్మతులు చేపట్టాలి



కుత్బుల్లాపూర్, జూన్ 1(వాయిస్ టుడే): జీడిమెట్ల డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వి. నరేందర్ రెడ్డి జీడిమెట్ల 132వ డివిజన్ పరిధిలోని ప్రధాన మరియు అంతర్గత రహదారులు అధ్వాన్న స్థితికి చేరుకుని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో, వర్షాకాలం ప్రారంభానికి ముందే అత్యవసరంగా ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టాలని కోరుతూ జీడిమెట్ల సర్కిల్--24 డిప్యూటీ కమిషనర్ శ్రీ శంకర్ సింగ్ గారికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వి. నరేందర్ రెడ్డి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, శివాజీ సర్కిల్ -- రాఘవేంద్ర కాలనీ రోడ్, గోదావరి హోమ్స్ పరిసరాలు, గాయత్రి నగర్, దుర్గా ఎస్టేట్, జీడిమెట్ల విలేజ్ తదితర ప్రాంతాల్లో రోడ్లు పూర్తిగా దెబ్బతిని పెద్ద పెద్ద గుంతలతో నిండిపోయాయని తెలిపారు. దీంతో ప్రతిరోజూ వాహనదారులు, విద్యార్థులు, మహిళలు మరియు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో గుంతల్లో వర్షపు నీరు నిలిచి ప్రమాదాల ముప్పు మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడకముందే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తాత్కాలిక ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పూర్తిగా దెబ్బతిన్న ప్రధాన మరియు అంతర్గత రహదారులకు సంబంధించి ఇంజినీరింగ్ అంచనాలు సిద్ధం చేసి, శాశ్వత సీసీ (సీసీ ) లేదా బీటీ (బిటీ) రోడ్ల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించి నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన అనంతరం డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్ సానుకూలంగా స్పందించి, 03-06-2026 (బుధవారం) నుండి ప్యాచ్‌వర్క్ పనులు ప్రారంభించి రోడ్లలోని గుంతలను పూడ్చి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కృష్ణనగర్ కాలనీ అధ్యక్షులు హరిప్రసాద్ , మహానగర్ కాలనీ అధ్యక్షులు కుమార్ , కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధి పెద్ది మల్లేష్ , మురళి గౌడ్ మరియు వారి అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి , రమణ రావు తదితరులు పాల్గొన్నారు. ప్రజల భద్రత, సౌకర్యాలు మరియు రవాణా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి వెంటనే పనులు ప్రారంభించాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రజల తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.



## గోధమ కుంట కాలనీ సమస్యల పరిష్కారంకు కృషి

నాగారం, జూన్ 1:-(వాయిస్ టుడే): నాగారం డివిజన్ పరిధి గోధుమ కుంట సాహితీ హరిహర కల్చరల్ అసోసియేషన్ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివారెడ్డి అన్నారు. సోమవారం కాలనీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న సమస్యల గురించి కాంగ్రెస్ నాయకులకు కాలనీవాసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కిరణ్ జ్యోతి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి పర్వత రెడ్డి, యువ నాయకులు కౌకుంట్ల జీవన్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు జీ రమేష్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## సత్యనారాయణ కాలనీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

నాగారం, జూన్1:-(వాయిస్ టుడే) నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీ యునైటెడ్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ (రి.నెం. 378/2026) నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. రోడ్ నెం.5, సాయిబాబా గుడి పక్కన ఖాళీ స్థలంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ యం.వి. రమణ నూతన అధ్యక్షులు శ్రీ జి. రఘు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ఎం. భద్రు నాయక్ మరియు 29 మంది కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు కౌకుట్ల జీవన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, పంగ హరి బాబు, మాజీ వార్డు సభ్యులు చిన్నం రాజు సాయినాథ్ గౌడ్, చిన్నం రాజు సతీష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గణపురం కొండల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్, టీజేఎస్ పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, పంగ సంతోష్, కాలనీ సలహాదారులు కె. వెంకటరత్నం, బి. అంజిరెడ్డి, శంకరప్ప, టీడీపీ నాయకులు ఉమా శంకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షులు రఘు ప్రసాద్ మాట్లాడుతూ, కాలనీలోని మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, భద్రత అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డుపై ఆక్రమణలు తొలగించండి

### సిఎంసి కమిషనర్ సిపిఐ వినతి



కుత్బుల్లాపూర్ జూన్ 1(వాయిస్ టుడే): ప్రజా పాలన పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా నేడు జగద్గిరిగుట్టకు విచేసినటువంటి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. చింతల్ సర్కిల్లో రోడ్డులు ఆక్రమణలకు గురై ప్రజల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుందని కావున రోడ్డుపైన ఉన్నటువంటి నిర్మాణాలను తొలగించి ప్రజల కష్టాలను తీర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి బిల్డింగులు బాల్కనీ పేరుతో నాలుగు ఫీట్లు రోడ్డుపైకి వచ్చి వారి వెనకాల ఉన్న నిర్మాణాలకు ఇబ్బంది చేకూరుస్తున్నారని, జగద్గిరిగుట్ట లోని మెయిన్ రోడ్ల పైన కమర్షియల్ వ్యాపారస్తులు వ్యాపారం రోడ్డుపైనే చేసి రోడ్డును ఆక్రమించుకున్నారని అలాంటి నిర్మాణాలను పై గతంలో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని ఇప్పటికైనా వాటిని తొలగించాల్సిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా జగద్గిరిగుట్ట నుండి బీరప్ప నగర్ మధ్యలో వేసిన రహదారి పక్కన స్థలం కబ్జాలకు గురికాకుండా ఫుట్పాత్తులు వేస్తే పాదాచార్లకు ఉపయోగపడుతుందని, జగద్గిరిగుట్ట డివిజన్ రోడ్లు పాడైపోయాయని నూతనంగా సిసి రోడ్లు వేయాల్సిన అవసరం ఉందని రాజీవ్ గృహకల్ప, వాంబే కాలనీలో నెలకొన్న సమస్యలను తీర్చాలని వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇదే అంశంపై గతంలో అధికారులకు పలుమార్లు వినతి పత్రం ఇచ్చినప్పటికీ పరిష్కరించలేదని ఇప్పటికైనా పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాములు, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు లతోపాటు వివిధ పార్టీల మరియు బస్తీల నాయకులు పాల్గొనడం జరిగింది.

## గ్రిల్ వర్క్ పనులు ప్రారంభం



నాగారం, జూన్ 1:-(వాయిస్ టుడే) : నాగారం ఎస్ వి నగర్ ఎంట్రన్స్ కమాన్ నుంచి ఐకామ్ కంపెనీ వరకు హెచ్ఎండిఏ రేడియల్ మెయిన్ రోడ్ లో రూ. 95 లక్షలతో సెంట్రల్ మీడియం గ్రిల్ వర్క్ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు కౌకుట్ల జీవన్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హరి బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ గౌడ్, దాసోహం నర్సింగ్ రావు గారు, సన్నీ యాదవ్, కందాడి శ్రీనివాస్ రెడ్డి, రాజి రెడ్డి, శివ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భవాని నగర్ కాలనీ వాసుల ఆవేదన

## - యూజీడీ, సీసీ రోడ్ల పనులు వెంటనే పూర్తి చేయాలి




కుత్బుల్లాపూర్ జూన్ 01(వాయిస్ టుడే): మేము, భవాని నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, తారా ఫంక్షన్ హాల్ సమీపంలోని భవాని నగర్ కాలనీలో నెలల తరబడి నిలిచిపోయిన యూజీడీ (యూజీడీ ) మరియు సీసీ రోడ్ల పనుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేస్తున్నాము. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు మధ్యలో నిలిచిపోవడంతో కాలనీలో మురుగునీరు రోడ్లపైకి వస్తోంది. రోడ్లు దెబ్బతిని ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారి, నీటి నిల్వలు, దోమల వ్యాప్తి, దుర్వాసన మరియు ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. కాలనీవాసులు క్రమం తప్పకుండా ఇంటి పన్నులు, ఇతర మున్సిపల్ పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, ప్రాథమిక మౌలిక సదుపాయాలు అందకపోవడం విచారకరం. వృద్ధులు, మహిళలు, విద్యార్థులు మరియు ఉద్యోగులు ప్రతిరోజూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించడం లేదు. పనులు ఎందుకు నిలిచిపోయాయో ప్రజలకు వివరించాలి. ఇప్పటికే మంజూరైన అభివృద్ధి పనులను ఎటువంటి రాజకీయ లేదా పరిపాలనా కారణాలతో ఆలస్యం చేయకుండా వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ప్రజల సంక్షేమం కంటే రాజకీయాలు ముఖ్యమనే పరిస్థితి ఉండకూడదు. ప్రజలు చెల్లించే పన్నులతోనే ప్రభుత్వ వ్యవస్థ నడుస్తుంది. అందువల్ల ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడం ప్రభుత్వ మరియు సంబంధిత అధికారుల బాధ్యత.

అధికారులు తక్షణమే స్పందించి:

నిలిచిపోయిన యూజీడీ పనులను వెంటనే ప్రారంభించాలి. సీసీ రోడ్ల నిర్మాణాన్ని అత్యవసరంగా పూర్తి చేయాలి. పనుల ఆలస్యానికి గల కారణాలను ప్రజలకు వెల్లడించాలి. పూర్తి చేసే గడువును అధికారికంగా ప్రకటించాలి. లేనిపక్షంలో భవాని నగర్ కాలనీ ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుంది. ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్ మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి ,పులి బలరాం జిల్లా కౌన్సిల్ సభ్యుడు మరియు రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.



## రూ.32 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

### అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు

బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్ జూన్ 01 : మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ లో అనేక రోజులుగా పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రైయినేజీ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సేవలు అందించేందుకు మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. సోమవారం బోడుప్పల్ బచ్చన్ స్కూల్ మేడిప్లస్ నుండి అమృత బార్ వద్ద ఉన్న మెడిప్లస్ వరకు నూతనంగా వేయనున్న సీసీ రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి అజయ్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ, గత పాలకుల వైఫల్యం కారణంగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే త్వరితగతిన పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నామని అందులో భాగంగానే రూ.32 లక్షల నిధులతో పనులు ప్రారంభం అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, బొమ్మక కళ్యాణ్ కుమార్, కొత్త దుర్గమ్మ, చీరాల నరసింహ, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, సుమన్ నాయక్, సీసా వెంకటేష్ గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్, బోడుప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అసర్ల బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం నీడలో విద్యుత్ శాఖ..!

### గుంతలు తవ్వి వదిలేసిన అధికారులు, కాంట్రాక్టర్



మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జూన్ 01 : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ మల్లకార్జున నగర్‌లో 11ఖ౦ భూగర్భ విద్యుత్ కేబుల్ పనులు స్థానికులకు ఇబ్బందికరంగా మారాయి. విద్యుత్ కేబుల్ ఏర్పాటు కోసం రోడ్లపై తవ్విన గుంతలను పూడ్చకుండా, కేబుల్ పనులను మున్సిపల్ శాఖ, ఎవీఔూడాదీ అధికారుల సమన్వయం లోపంతో అధికారులు మరియు కాంట్రాక్టర్ మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఇరుకైన వీధుల్లో ఇళ్ల ముందే పెద్ద గుంతలు ఉండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు రాకపోకలు సాగించడంలో ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా తవ్విన మట్టిని, రోడ్డు శిథిలాలను అక్కడే వదిలేయడంతో దుమ్ము, ధూళి సమస్యలు కూడా పెరిగాయని ప్రజలు చెబుతున్నారు. ఒకవైపు వాటర్ లైన్ పక్కనే 11ఖ౦ కేబుల్ వేయడంపై అనుమానాలు వ్యక్తమవుతుండగా, మరోవైపు పనులు అసంపూర్తిగా వదిలేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు. తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి గుంతలను పూడ్చి, రోడ్లను యథాస్థితికి తీసుకురావాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.



## అన్నోజీగూడలో బిఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశం

**అధ్యక్షతన బండారి శ్రీనివాస్ మాజీ ఎంపీపీ.**

**ముఖ్య అతిథులుగా హాజరైన బిఆర్ఎస్ నాయకులు.**

ఘట్కేసర్, వాయిస్ టుడే న్యూస్ జూన్ 01 : మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని ఘట్కేసర్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యుల విస్తృత స్థాయి సమావేశం అన్నోజీగూడలోని తులిప్స్ గ్రాండ్‌లో ఉమ్మడి ఘట్కేసర్ మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, చామకూర మహేందర్ రెడ్డి,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి హాజరై బీఆర్ఎస్ పార్టీ బలోపేతం, బూత్ స్థాయి కార్యాచరణ, ప్రజా సమస్యలపై పోరాటాలు మరియు రాబోయే రాజకీయ కార్యాచరణపై నాయకులు, కార్యకర్తలు చర్చించారు. పార్టీ విజయానికి బూత్ కమిటీ సభ్యులే వెన్నెముకగా నిలవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోచారం మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, కొడే పోచయ్య, శ్యామల శ్రీనివాస్, ఆకుల మధుకర్, సురేందర్రెడ్డి, నల్లవెల్లి శేఖర్, రమేష్, పన్నాల కొండల్ రెడ్డి, మాధవరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, సామల సందీప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, మాజీ వార్డ్ మెంబెర్స్ తదితరులు కలిసి పాల్గొన్నారు.

# గోషామహల్‌లో బీఆర్ఎస్ బూత్ కమిటీల బలోపేతానికి కార్యాచరణ





## ప్రతి బూత్‌కు ఇద్దరు నాయకులను నియమించాలి : తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్: జూన్1(వాయిస్ టుడే): గోషామహల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు బూత్ స్థాయి కమిటీలను పటిష్టం చేయాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం ఆదర్శ్‌నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆయన అధ్యక్షతన గోషామహల్ నియోజకవర్గానికి చెందిన డివిజన్, బూత్ స్థాయి బీఆర్ఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ గోషామహల్ నియోజకవర్గంలో 235 బూత్‌లు ఉన్నాయని, ప్రతి బూత్‌కు ఇద్దరు చొప్పున పార్టీ నాయకులను నియమించుకుని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. పార్టీ కార్యకర్తలను సంఘటితం చేసి బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా బూత్‌వారీగా ఓటరు జాబితాలను నిశితంగా పరిశీలించాలని, పార్టీకి అనుకూలంగా ఉన్న ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించబడకుండా అప్రమత్తంగా ఉండాలని నాయకులకు సూచించారు. అదే విధంగా ఈ నెల 7వ తేదీ ఆదివారం తెలంగాణ భవన్‌లో గోషామహల్ నియోజకవర్గ డివిజన్ నాయకులు, బూత్ స్థాయి నాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. నియోజకవర్గంలోని నాయకులు తప్పనిసరిగా హాజరై పార్టీ కార్యక్రమాల విజయవంతానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగేందర్ గౌడ్, గోషామహల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్.వి. మహేందర్ కుమార్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన గడ్డం శ్రీనివాస్ యాదవ్, ఉద్యమకారులు, డివిజన్ స్థాయి నాయకులు, బూత్ స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోజులో 30 నిమిషాల రన్ హాస్పటల్‌కు దూరం చేస్తుంది

### మే నెల మొత్తం 31 డేస్ 21 కిలోమీటర్ల రన్...

### ఇంటలిజెన్స్ ఐసీసీసి ఇన్స్పెక్టర్ దుబ్బాకిషన్...

ఉప్పల్/సికింద్రాబాద్, జూన్ 01(వాయిస్ టుడే ప్రతినిధి): ఆరోగ్యానికి రన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రతి రోజు ఒక 30 నిమిషాలు రన్నింగ్ గానీ, వాకింగ్ గాని చేసినట్లయితే ఎవ్వరూ ఆసుపత్రి కి పోవాల్సిన అవసరం ఉండదని ఇంటలిజెన్స్ ఐ సి సి సి ఇన్స్పెక్టర్ దుబ్బాకిషన్ తెలిపారు. చెంగిచెర్ల శాంతివనం రన్నర్స్ గ్రూప్ లో సభ్యుడు అయిన దుబ్బ కిషన్ మే నెల 1 వ తేదీ నుండి 31 వరకు ప్రతి రోజు 21.1 కి మీ పరుగును పూర్తి చేసిన ఇన్స్పెక్టర్ దుబ్బ కిషన్ ను శాలువా తో ఉప్పల్ భగాయత్ లో ఎల్బీనగర్ రన్నర్స్ మరియు ఉప్పల్ రన్నింగ్ గ్రూప్ సభ్యులు సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ దుబ్బ కిషన్ మాట్లాడుతూ నేను 2012 నుండి రన్ ను ప్రారంభించడం జరిగింది. 2021 లో ఎయిర్టెల్ మారథాన్ తో పరుగు పోటీ లలో పరుగు ప్రారంభించి ఇప్పటి వరకు 12 ఫుల్ మారథాన్ (42.192 కి మీ) ను,25 హాఫ్ మారథాన్ పూర్తి చేయడం జరిగింది . ఈ సంవత్సరం మే 1 వ తేదీ నుండి 31 వరకు మొత్తం 31 రోజులు ప్రతి రోజు 21.1 కి మీ పరుగును పూర్తి చేశాను, ఈ పరుగును పూర్తి చేయడానికి శాంతి వనం రన్నర్ గ్రూప్ సభ్యులు ఎంతగానో ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఈ పరుగును పూర్తిచేసిన నన్ను కొంతమంది అయినా ఆదర్శంగా తీసుకొని పరుగు ను ప్రారంభిస్తారు అని ఆశిస్తున్నానన్నారు. ముఖ్యంగా ఇలాంటి పరుగు లో పాల్గొనాలంటే ఎవరి ఆరోగ్య పరిస్థితులను వారు దృష్టిలో పెట్టుకొని తమకు సాధ్యమైనంత వరకు మాత్రమే పరుగు చేయాలని సూచించారు.

## తెలంగాణ ఆవిర్భావం రోజే అపాయింట్మెంట్ డేట్ ప్రకటించాలి

**ముందుగా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలి**

**తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్**

**ఇందిరా పార్కు వద్ద టీజేఎంయు మహా దీక్ష**



సికింద్రాబాద్, జూన్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 02 నే ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయు అపాయింట్మెంట్ డేట్ గా ప్రకటించాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్మ చౌక్ వద్ద తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో మహాదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ మే ఒకటి న ముఖ్యమంత్రి అన్ని యూనియన్ అధ్యక్ష కార్యదర్శులతో సమావేశంలో మీకు ముందుగ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలా?, లేక యూనియన్ ఎన్నికలు నిర్వహించాల? ఏది కావాలో ఆ నిర్ణయాన్ని ఎండి కి తెలియజేయమని చెప్పిన పిదప, అన్ని యూనియన్లు విలీనం చేయాలని రాతపూర్వకంగా తెలియజేశారన్నారు. కానీ రవాణా శాఖ మంత్రి అట్టి విషయాన్ని పరిగణలోకి తీసుకోకుండా ముందుగా ఎన్నికలు నిర్వహిస్తానని చెప్పడంతో ఆర్టీసీ ఉద్యోగులు అయోమయానికి గురయ్యారని చెప్పారు. రవాణా శాఖ మంత్రి ఈ విషయాన్ని పున పరిశీలించి ముందుగా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని దానికి సంబంధించిన అపాయింటెడ్ డేట్ ని ఇవ్వాలని కోరారు. లేనిచో తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ఆమరణ నిరాహార దీక్ష చేపడుతుందని తెలిపారు. దీక్షకు ఆర్టీసీ సమాఖ్య నాయకులు రాజి రెడ్డి మద్దతు తెలిపి మాట్లాడుతూ జూన్ 2వ తేదీన వీలిన ప్రకటన చేయకుంటే తదుపరి కార్యాచరణ చేపడతామని అన్నారు.





# జాతీయస్థాయిలో దక్షిణ మధ్య రైల్వే ప్రతిష్టను పెంచిన ఎస్.సి.ఆర్ క్రీడా జట్లు

### ఆల్ ఇండియా హాకీ టోర్నమెంట్‌లో ఎస్‌సీఆర్ హాకీ జట్టుకు రన్నరప్ ట్రోఫీ...

సికింద్రాబాద్, జూన్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): అద్భుత ప్రదర్శన, క్రమశిక్షణ తో కూడిన ఆటతీరు తో సౌత్ సెంట్రల్ రైల్వే పురుషుల హాకీ జట్టు ఆల్ ఇండియా హాకీ టోర్నమెంట్‌లో రన్నరప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఫైనల్‌లో స్వల్ప తేడాతో టైటిల్‌ను కోల్పోయినప్పటికీ, జట్టు ప్రదర్శన క్రీడాభిమానుల ప్రశంసలను అందుకుంది. తమిళనాడులోని కోవిల్ పట్టిలో మే 21 నుంచి 30 వరకు నిర్వహించిన ఆల్ ఇండియా హాకీ టోర్నమెంట్ లీగ్ దశలో ఎస్‌సీఆర్ జట్టు కర్ణాటక, తమిళ నాడు జట్లపై విజయాలు సాధించి తదుపరి దశకు అర్హత సాధించింది. అనంతరం క్వార్టర్ ఫైనల్లో పంజాబ్ అండ్ సింధు బ్యాంక్ జట్టును 4-2 తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకుంది. సెమీ ఫైనల్లో ఇండియన్ ఆర్మీ జట్టుతో తలపడిన ఎస్‌సీఆర్, ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా 3-0 స్కోరుతో ఘన విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో ఇండియన్ నేవీ జట్టుతో ఎస్‌సీఆర్ తలపడింది. నిర్ణీత సమయంలో ఇరు జట్లు 1-1తో సమంగా నిలవడంతో విజేతను నిర్ణయించేందుకు షూటౌట్ నిర్వహించారు. షూటౌట్‌లో నేవీ జట్టు 4-3 తేడాతో విజయం సాధించగా, ఎస్‌సీఆర్ జట్టు రన్నరప్ గా నిలిచి జాతీయ స్థాయిలో దక్షిణ మధ్య రైల్వే ప్రతిష్ఠను మరింత పెంచింది.

### ఎస్ సి ఆర్ రైల్వే మహిళల బాస్కెట్‌బాల్ జట్టుకు జాతీయ ఛాంపియన్ ట్రోఫీ

తమిళనాడులోని కోయంబత్తూర్ లో మే27 నుంచి 31 వరకు నిర్వ హించిన ఆల్ ఇండియా బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో దక్షిణ మధ్య రైల్వే మహిళల బాస్కెట్‌బాల్ జట్టు విజేతగా నిలిచి ప్రతిష్ఠాత్మక ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. టోర్నమెంట్ అంతటా అద్భుత ప్రదర్శన కనబరిచిన ఎస్‌సీఆర్ జట్టు, వరుసగా సెంట్రల్ రైల్వే , 1ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, సౌత్ వెస్ట్రన్ రైల్వే, కేరళ పోలీస్ జట్లపై విజయాలు సాధించి ఫైనల్‌కు చేరుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో కేరళ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు జట్టుతో తలపడిన ఎస్‌సీఆర్ మహిళల జట్టు నిర్ణీత సమయంలో 49-49 స్కోరుతో సమంగా నిలిచింది. అనంతరం నిర్వహించిన అదనపు ఐదు నిమిషాల ప్లే-ఆఫ్‌లో మెరుగైన ఆటతీరును ప్రదర్శించి విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది.

టోర్నమెంట్‌లో ఎస్‌సీఆర్ జట్టు తరఫున అద్భుత ప్రతిభ కనబరిచిన హర్షిత బోపయ్య కు మోస్ట్ ప్రామిసింగ్ ప్లేయర్ అవార్డు లభించింది. ఆమె ప్రదర్శన జట్టు విజయానికి కీలకంగా నిలిచినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ విజయంతో దక్షిణ మధ్య రైల్వే మహిళల బాస్కెట్‌బాల్ జట్టు జాతీయ స్థాయిలో తన ప్రతిభను మరోసారి చాటుకొని క్రీడారంగంలో సంస్థకు గర్వకారణంగా నిలిచింది.



## జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం...

### రెస్లింగ్ అకాడమీలో సమ్మర్ క్యాంప్ టోర్నమెంట్

సికింద్రాబాద్, జూన్ 0 1 (వాయిస్ టుడే ప్రతినిధి): యువతలో రెస్లింగ్ క్రీడపై ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు అకాడమీ కృషి చేస్తోందనీ కోచ్ కె. యశ్వంత్ కుమార్ చెప్పారు. ఈ మేరకు సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ సైక్లింగ్ వెల్లోడ్రోంలో ఉన్న స్టాగ్ రెస్లింగ్ అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ రెస్లింగ్ టోర్నమెంట్ --2026ను ఘనంగా నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ రెస్లింగ్ కోచ్ కె. యశ్వంత్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీల్లో యువ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ టోర్నమెంట్‌కు డబ్ల్యూసీడబ్ల్యూఓ మెడికల్ మిషన్ హెడ్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. సుమారు 100 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో రాంచరణ్ తొలి స్థానం సాధించి విజేతగా నిలిచాడు. ఆకాష్ ద్వితీయ స్థానం, విఘ్నేష్ తృతీయ స్థానం దక్కించుకున్నారు. విజేతలకు అతిథులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.




## ముందస్తు పూడికతీత పనులు చేపట్టాలి

### మేకల కీర్తి హర్షకిరణ్

సికింద్రాబాద్, జూన్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని నాలాలలో పూడికతీత పనులు చేపట్టాలని బిజెపి నాయకురాలు బౌద్ధ నగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తిహర్షకిరణ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ మంగతాయరు ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మేకల కీర్తి హర్షకిరణ్ మాట్లాడుతూ.. నాలాలలో పేరుకుపోయిన చెత్త మట్టిని త్వరితగతిన తొలగించాలన్నారు. తీసిన వ్యర్థాలను రోడ్లపైనే 10 నుండి 15 రోజుల పాటు వదిలేయడం జరుగుతుందన్నారు. కారణంగా ఆది మళ్లీ వర్షపు నీటితో పాటు నాలాల్లోకి చేరి ముంపునకు కారణమవుతున్నాయని చెప్పారు. స్థానిక ప్రజలు విషజ్వరాల బారిన పడాల్సి వస్తుందన్నారు. వర్ష బావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా నాళాలలో పూడికతీత ప్రారంభించాలని కోరారు. తీసిన చెత్త మట్టిని అక్కడి నుండి తరలించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా అధికులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శ్యాము ముదిరాజ్, నాగరాణి, సరిత తదితరులు పాల్గొన్నారు.



## హెల్మెట్ ధరించి వాహనాలను నడపడం సురక్షితం

### మల్కాజిగిరి సీపీ సుమతి

### సంగీత్ చౌరస్తాలో భారీ హెల్మెట్ నమూనా

సికింద్రాబాద్, జూన్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ప్రాణాలను కాపాడుతుందని, వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపడం సురక్షితమని మల్కాజిగిరి సీపీ సుమతి సూచించారు. ఈ మేరకు సోమవారం మెడికవర్ ఆసుపత్రి సహకారంతో ట్రాఫిక్ పోలీసులు సికింద్రాబాద్ సంగీత్ చౌరస్తాలో భారీ హెల్మెట్ నమూనాను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపి సుమతి హాజరై హెల్మెట్ నమూనాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వాహనదారులకు హెల్మెట్ రక్షన గురించి అవగాహన కల్పించడంలో ఈ నమూనా ఉపయోగపడుతుందన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించి సురక్షితమైన ప్రయాణాన్ని కొనసాగించాలని వివరించారు. వాహనదారులు రోడ్డు భద్రత పై అవగాహనను పెంచుకుంటూ క్రమిశిక్షణతో కూడిన డ్రైవింగ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ రాహూల్ రెడ్డి, మెడికవర్ ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా. రమేష్ శిఘాకోలి, హెడ్ ఆఫ్ క్రిటికల్ కేర్ డా. బాలసుబ్రహ్మణ్యం, సెంటర్ హెడ్ కృష్ణవేణి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, పోలీసు శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రతిభావంతులను సన్మానించుకోవడం మంచి సంప్రదాయం...

సికింద్రాబాద్ జూన్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రతిభావంతులను సన్మానించుకోవడం మంచి సంప్రదాయమని డాక్టర్ ఎం కె రాములు, దైవజ్ఞన శర్మ,డాక్టర్,ఆర్, ప్రసన్న రాణి , కూచిపూడి , అన్నారు. నవ వసంతం కూచిపూడి కళానిలయం శ్రీ తాళీపాక అన్నమాచార్య 617వ, జయంతి సందర్భంగా, అవార్డ్స్, నవ వసంత కూచిపూడి ,కళా నిలయం ఆధ్వర్యంలో తెలంగాణ సరస్వతి పరిషత్, బొగ్గులకుంట, ఆబిడ్స్, కూచిపూడి గురువులు గూడెపు నర్సింగ్ రావు,శాస్త్రీయ, ఆధునిక నృత్యప్రదర్శనలు నిర్వ హించి చిన్నారులు, వివిధ రంగాలవారికి అన్నమయ్య అవార్డ్స్ సర్టిఫికెట్లు, పురస్కారాల బహూకరణ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన పురస్కారా లను బహూకరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు నాట్యంలో శిక్షణ ఇప్పించా లనికోరారు. సత్యనారాయణ, వేము వందనం ,కూచిపూడి నాట్య గురువులు,గుడెపు సాయిశ్రీ, విశిష్ట రావు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన ఇంటి సర్వే గడువును మరో 15 రోజులు పొడిగించాలి

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



హైదరాబాద్, జూన్ 01: దేశవ్యాప్తంగా కొనసాగుతున్న జనగణన ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే (హౌస్ లిస్టింగ్) గడువును మరో 15 రోజులు పొడిగించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ప్రధానమంత్రికి ఓ లేఖ వ్రాశారు. రాష్ట్రాలతో పాటు దేశంలోని పలు ప్రాంతాల్లో వేసవి సెలవులు, ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్యా అవసరాల కారణంగా లక్షలాది కుటుంబాలు తమ నివాస గృహాలకు దూరంగా ఉండటంతో ఇంటింటి సర్వే పూర్తి స్థాయిలో జరగలేదని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. తాజాగా వెలువడిన అధికారిక సమాచారం ప్రకారం తెలంగాణలోనే సుమారు 20 లక్షల ఇండ్లలో సర్వే ఇంకా పెండింగ్లో ఉన్నట్లు వెల్లడైందన్నారు. రాష్ట్ర జనాభా 4 కోట్లకు పైగా చేరే అవకాశమున్న నేపథ్యంలో ప్రతి కుటుంబం వివరాలు ఖచ్చితంగా నమోదు కావడం అత్యంత కీలకమని గుజ్జ సత్యం అన్నారు. జనగణన అధారంగానే సంక్షేమ పథకాల రూపకల్పన, నిధుల కేటాయింపు, విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకుంటారని ఆయన గుర్తు చేశారు. ప్రత్యేకించి బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, వలస కార్మికులు, అద్దె ఇళ్లలో నివసించే కుటుంబాలు మరియు విద్యార్థుల వివరాలు నమోదు కాకుండా మిగిలిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే గడువు ముగిసే సమయానికి ప్రజలు తమ స్వగ్రామాలు, నివాస ప్రాంతాలకు పూర్తిగా చేరుకోకపోవడంతో అనేక కుటుంబాలు జనగణనకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. జనగణనలో ఒక్క కుటుంబం కూడా మినహాయింపుకు గురికాకుండా సమగ్ర సమాచారం సేకరించాలంటే కేంద్ర ప్రభుత్వం స్పందించి ప్రస్తుత గడువును కనీసం మరో 15 రోజులు పొడిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే సర్వేపూర్తి కాని ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మిగిలిన కుటుంబాల వివరాలను నమోదు చేయాలని సూచించారు. సమగ్ర జనగణన ద్వారానే దేశంలోని అన్ని సామాజిక వర్గాల నిజమైన జనాభా, అర్థిక సామాజిక పరిస్థితులు వెలుగులోకి వస్తాయని, తద్వారా అభివృద్ధి ఫలాలలు ప్రతి వర్గానికి సమానంగా చేరే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# పదవి విరమణ ఉద్యోగానికి గాని జీవితానికి కాదు

## విద్యుత్ శాఖలో 36 సంవత్సరాలుగా వివిధ హోదాలో సేవలు అందించిన కేఎల్ శ్రీనివాస్



హైదరాబాద్, జూన్ 01: పదవి విరమణ ఉద్యోగానికే గాని జీవితానికి కాదని మిగిలిన శేషా జీవితాన్ని కుటుంబ సభ్యుల మధ్య హాయిగా గడపాలని, టీజీఎస్ పీడీసీఎల్ సీఎండీ, జీటేష్ పాటిల్ పేర్కొన్నారు. విద్యుత్ శాఖ లో 36 సంవత్సరాల పాటు, ఏఈ, ఏడిగా, విజిలెన్స్ అధికారిగా, వివిధ హోదాలో సమర్థవంతంగా విధులను నిర్వహించి ప్రజలకు,ఇటు ప్రభుత్వానికి, శ్రీనివాసరావు చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. విద్యుత్ శాఖలో ఏడీగా హోదాలో పదవి విరమణ చేసిన సందర్భంగా, సిఎండి ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా, ఎండనక, వాననక, పండగలు సెలవులను సైతం లెక్కచేయకుండా, 36 సంవత్సరాల పాటు విద్యుత్ శాఖలో, ఎలాంటి మచ్చ లేకుండా సమర్థవంతంగా, విధులు నిర్వహించి ఈరోజు పదవి విరమణ పొందడం బాధాకరంగా ఉందన్నారు, ఆనాటి జేసీఏ సాటి ఉద్యోగస్తులకు అధికారులకు సహాయంతో ఉద్యోగ ధర్మాన్ని అని అనుసరించిన వాడు, శ్రీనివాస్ అని కొనియాడారు, విద్యుత్ శాఖ ప్రభుత్వ ఖజానాకు, విజిలెన్స్ విభాగంలో పనిచేసినప్పుడు, మొండి బకాయిలను సైతం వసూలు చేసి, సంస్థకు ఆర్థికంగా,అండగా నిలిచారని సందర్భంగా ఆయన గుర్తు చేశారు, పాతబస్తీలో సైతం ఎదురు నిర్వహించినప్పుడు శ్రీనివాసు, ఎలాంటి అధైర్య పడకుండా, మొండి బకాయిలను వసూలు చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు, కొన్ని సందర్భాల్లో ఆయన పై దాడులు చేసేందుకు ప్రయత్నించిన శ్రీనివాస్ మొక్క పోయిన ధైర్యంతో, విధులను సక్రమంగా నిర్వహించారని ఆయన తెలిపారు, ఇలాంటి ఉద్యోగి నేడు మన మధ్య ఉండకపోవడం కొత్త బాధగా ఉందని, ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగి, ఎన్నిటికైనా పదవీ విరమణ చేయాల్సింది ఉంటుందని, ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు, అనంతరం కే ఎల్ శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు, ఉద్యోగులమంతా మీ వెంట ఉంటామని ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.

# అర్ధరాత్రి వరకు కొనుగోలు కేంద్రాల్లోనే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

## నియోజకవర్గంలో మేడిపల్లి సత్యం అభివృద్ధి రాజ్యాంగం నడుస్తోంది

## జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్




కరీంనగర్, జూన్ 01(వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీపీఎస్ విధానంతో లారీల కొరత,అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోవడం వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ,నియోజకవర్గ రైతులను తన కుటుంబ సభ్యులుగా భావించి చొప్పదండి ఎమ్మెల్యే,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం పనిచేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలతో కలిసి పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఇటీవల మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు.మొన్న అర్ధరాత్రి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దే ఉండి,ఒక ఎమ్మెల్యేగా కాకుండా మానవత్వంతో రైతుల బాధను అర్థం చేసుకొని స్వయంగా లారీ ఎక్కి ధాన్యం తరలింపును పర్యవేక్షించిన మేడిపల్లి సత్యంను మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ లారీ ఎక్కి వస్తావా,బస్సు ఎక్కి వస్తావా అంటూ పాటలు పాడుతూ వ్యంగ్యంగా మాట్లాడటం సరికాదని వారు విమర్శించారు.గత బీఆర్ఎస్ పాలనలో "అన్నా మాకు నీళ్లు కావాలి" అని రైతులు అడిగితే, ఈ ఏడాది రాళ్ల వాన పడి పంట కొట్టుకుపోయిందని అనుకోండి అని నాటి ముఖ్యమంత్రి,నాటి మంత్రులు మాట్లాడటం వల్ల రైతులు ఎంతగానో ఆవేదన చెందారని గుర్తుచేశారు.గంగాధరకు డిగ్రీ కళాశాల మంజూరు,ఆర్నకొండ నుండి మల్యాల వరకు రోడ్డు నిర్మాణం,కొండగట్టు ఆలయ అభివృద్ధికి రూ.36 కోట్లు మంజూరు ఇలాంటి నిర్మాణాత్మక పనులతో నియోజకవర్గంలో మేడిపల్లి సత్యం అభివృద్ధి రాజ్యాంగమే నడుస్తోందని, బీఆర్ఎస్ నేతలే స్వయంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనులను ప్రశంసించిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. నారాయణపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రం ఘటనలో ఎమ్మెల్యే సత్యంను టార్గెట్ చేస్తూ,రైతులపై కేసులు పెట్టారని సుంకే రవిశంకర్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఖండించారు.పూడూరు, గంగాధరలో ధర్నాలు జరిగినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిపైనా కేసులు పెట్టలేదని స్పష్టం చేశారు.వరద కాలువ విషయంలో నీటిపారుదల శాఖ మంత్రిని కలిసి ముంపు బాధితులకు పరిహారం అందించాలని, చుక్కనీరు వృధా కాకుండా చూడాలని సత్యం కృషి చేస్తున్నారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా రైతులకు సహాయం చేయాల్సిన సమయంలో ఆరోపణలు చేయడం సరికాదని, నియోజకవర్గ ప్రజలు మేడిపల్లి సత్యంను తమ కుటుంబ సభ్యుడిగా చూసుకుంటున్నారని పేర్కొన్నారు.రైతుల సెంటిమెంట్తో రాజకీయాలు చేస్తే ప్రజలు క్షమించరని హెచ్చరించారు. నారాయణపూర్ సర్పంచ్ బాబా లక్ష్మి మధు మాట్లాడుతూ ప్రతి గ్రామ సభలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వచ్చి ఇబ్బందులకు గురి చేస్తు,ప్రతి గ్రామ సభను అడ్డుకుంటున్నారు.అధికారులు కూడా గ్రామానికి వస్తే వారిని బెదిరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తే వారు రావడానికి భయపడుతున్నారు.నిన్న ఐకెపి సెంటర్లో జరిగిన సంఘటన గ్రామ సర్పంచ్ కు గాని,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు గాని ఎలాంటి సంబంధం లేదు,అది వారి వ్యక్తిగత విషయము.అక్కడ ఉన్న నిర్వాహకురాలిని సుంకే రవిశంకర్ అనుచరులు వ్యక్తిగతంగా దూషిస్తూ బెదిరించడంతో వారు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు.నారాయణపూర్ ముంపు గ్రామానికి సంబంధించి గతంలో శాసనసభ్యులుగా ఉన్న సుద్దాల దేవయ్య, బొడిగెశోభ,సుంకే రవిశంకర్ గాని ముంపు గ్రామాల ప్రజలకు నష్టపరిహారం గురించి ఒక్కసారి కూడా మాట్లాడిన సందర్భం లేదు,ప్రస్తుత శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నిండు అసెంబ్లీ సభలో నారాయణపూర్ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ప్రస్తావించిన విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అన్నారు.ఈ సమావేశంలో గంగాధర మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంత్రి మహేందర్,మాజీ అధ్యక్షులు పురుమల్ల మనోహర్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్,గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, తాడిజెర్రీ సర్పంచ్ రామిడి రాజిరెడ్డి, నాయకులు రుద్ర మల్లేశం,సాయిని ఐలయ్య పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు!

## వట్టిమల్ల గొల్లపల్లి ఉపసర్పంచ్ బండ గణేష్‌తో పాటు 30 మందికి కండువా కప్పిన ప్రభుత్వ విప్

## అభివృద్ధి, సంక్షేమ పాలనకు వేములవాడలో రోజురోజుకూ బలపడుతున్న హస్తం పార్టీ

వేములవాడ జూన్ 1,(వాయిస్ టుడే): వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ రోజురోజుకూ పుంజుకుంటోంది. నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా రంజక పాలన, నిరంతర అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి వలసల పర్వం కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ బండ గణేష్, ప్రముఖ నాయకులు నూనె నగేష్, బండ నవీన్ లతో పాటు సుమారు 30 మంది ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. వేములవాడలో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వీరందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



# అంబేద్కర్ యువజన సంఘం మహాదిగ అధ్యక్షుడిగా దొబ్బల సంజీవ్ ఏకగ్రీవ ఎన్నిక!

కోనరావుపేట జూన్ 1,(వాయిస్ టుడే)రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం మహాదిగ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సుద్దాల గ్రామ అంబేద్కర్ యువజన సంఘం మహాదిగ అధ్యక్షుడిగా దొబ్బల సంజీవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిన్ననాటి నుంచే మానవత్వ దృక్పథంతో, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటూ.. ప్రస్తుతం గ్రామ వార్డు సభ్యుడిగా ఉత్తమ సేవలు అందిస్తున్న యువ బహుజన నాయకుడు దొబ్బల సంజీవ్‌ను సంఘ పెద్దలు, యువత కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనల మార్గంలో, మహనీయుల ఆశయాల సాధనలో సంజీవ్ ముందుకెళ్తారని ఈ సందర్భంగా గ్రామస్తులు ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దొబ్బల సంజీవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సంఘ పెద్దలకు, యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహాదిగ యువతకు ప్రాధాన్యత ఇస్తూ వారి అభివృద్ధి కోసం, సంఘం బలోపేతం కోసం నిరంతరం పాటుపడతాను. వార్డు సభ్యుడిగా గ్రామాభివృద్ధికి ఏ విధంగానైతే కృషి చేశానో.. అదే నమ్మకంతో నాపై ఉంచిన బాధ్యతను నెరవేరుస్తూ మహాదిగ జాతి అభ్యున్నతి కోసం శ్రమిస్తాను. మహనీయుల ఆశయాల సాధనే ధ్యేయంగా నా కర్తవ్యాన్ని నిర్వహిస్తాను. ఈ కార్యక్రమంలో దొబ్బల సంజీవ్, సంఘ పెద్దలు దొబ్బల దాస్, రాజయ్య, లక్ష్మయ్య, అమోస్, మహేష్, లింగయ్య, రాము, దేవయ్య, దండు స్వామి, శ్రీను దాస్, ప్రభాకర్, బొడ్డు ఆనందం, స్వామి, రాజు, ఓదెలపల్లి శంకరయ్య, రాజయ్య, గంగయ్యలతో పాటు.. యువకులు ప్రశాంత్, ధర్మేందర్, ప్రణయ్, ప్రవీణ్, కార్తీక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిరమిడ్ ధ్యాన సొసైటీ ఆధ్వర్యంలో బాలలకు ధ్యానము, సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ



హుజురాబాద్, జూన్ 1 (వాయిస్ టుడే): పట్టణంలోని ఆర్ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో పిరమిడ్ ధ్యాన సొసైటీ బోధకులు చింత అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బాలలకు ధ్యానంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అనంతరము ధ్రువ పత్రములు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా ఆర్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాలులో ధ్యానాన్ని నిర్వహిస్తూ ఎంతోమంది మానసిక, శారీరక ఉల్లాసానికి తోడ్పాటును అందిస్తున్న చింత అనిల్ కుమార్ ను అభినందించినారు. బాల వికాసములో భాగంగా ధ్యానము పిల్లలలో ఏకాగ్రతను పెంపొందించడంతోపాటు, వారిలో జ్ఞాపక శక్తి పెరుగుదలకు తోడ్పడి పిల్లల యొక్క సమగ్ర వికాసాభివృద్ధికి తోడ్పడుతుందని అభిప్రాయపడినారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించి చిన్నతనం నుండే ధ్యానం యొక్క విశిష్టతను తెలియజేసి తమ పిల్లలలో మంచి భావాలను ఉత్పన్నం చేసి వారి యొక్క సంపూర్ణ అభివృద్ధికి తోడ్పాటు అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటను వేయవలసిన బాధ్యత పిల్లల తల్లిదండ్రుల పైన ఉందని సూచించినారు. అదేవిధంగా పిల్లల యొక్క శారీరక మానసిక అభివృద్ధికి తోడ్పడే నాట్య శిక్షణను గత కొన్ని రోజులుగా అందిస్తున్న డాన్స్ మాస్టర్ చిదురాల రాజేష్ సేవలు అనిర్వచనీయమని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో క్యాస రవీందర్, కౌన్సిలర్ బొడ్డు మొగిలయ్య, సందేల వెంకన్న, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి, వేల్పుల రత్నం, పోగు సమ్మయ్య మరియు పిల్లల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ సమావేశానికి కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ కు ఆహ్వానం

## ఈనెల 3, 4 తేదీలలో జరగనున్న సమావేశాలు

## ఋషికేష్ నగరపాలక సంస్థ ఆహ్వానంమేరకు సమావేశాల్లో పాల్గొననున్న మేయర్ కోలగాని శ్రీనివాస్



కరీంనగర్, జూన్ 01(వాయిస్ టుడే): ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగే ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ 117 వ సమావేశాల్లో గౌరవ అతిథిగా పాల్గొనాల్సిందిగా కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ కు ఋషికేష్ నగరపాలక సంస్థ ఆహ్వానం పలికింది.ఈ మేరకు ఋషికేష్ నగరపాలక సంస్థ నుండి మేయర్ కోలగాని శ్రీనివాస్ కు ఆహ్వాన పత్రికను పంపించారు.జూన్ 3,4 తేదీల్లో ఋషికేశ్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ అధ్యక్షురాలు రేణు బాల గుప్తా అధ్యక్షతన నిర్వహించనున్న సమావేశాలకు ముఖ్యఅతిథిగా ఉత్తరాఖండ్ ముఖ్య మంత్రి పుష్కర్ సింగ్ ధామితో పాటు పలువురు క్యాబినెట్ మంత్రులు,రాజ్యసభ, లోక్ సభ సభ్యులు హాజరుకానున్నారు.ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ కార్యదర్శి ,ఆహ్వాన కర్త మనోజ్ గుప్తా,సహా ఆహ్వాన కర్త,ఋషి కేష్ నగరపాలక సంస్థ మేయర్ రణజాయ్ పాన్వర్ ల ఆహ్వానం మేరకు మేయర్ కోలగాని శ్రీనివాస్ సమావేశాల్లో పాల్గొననున్నారు.ప్రధానంగాఈ సమావేశాల్లో దేశంలోని వివిధ రాష్ట్రాల మేయర్లు పాల్గొని పట్టణాభివృద్ధి,నగర పాలన,ప్రజా సేవల మెరుగుదల,స్మార్ట్ సిటీ కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించనున్నారు.



# అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.. ప్రజావాణిలో 291 దరఖాస్తులు

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ 01 (వాయిస్ టుడే): ప్రజావాణి లో ప్రజలు సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కాగా ప్రజావాణి మొత్తం 291 దరఖాస్తులు వచ్చాయి.డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంతో పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలలోనూ ప్రజావాణి కొనసాగు తుందని స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. ప్రజావాణి లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించి కానుకలు ఇచ్చి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





**ప్రజా పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు.**

**ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారు ల కళ్లలో ఆనందం**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



బోయినపల్లి జూన్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం లో సామూహిక గృహప్రవేశాల లో జిల్లా కలెక్టర్ తో కలిసి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. అంతకు ముందు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యము లు అధికారులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం ప్రభుత్వం నిర్మించిన నమూనా గృహం.ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యము జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ ప్రారంభించారు. తడగొండ గ్రామంలో సామూహిక గృహప్రవేశాలలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పాల్గొనగా బోయినపల్లి మండల కేంద్రంతో పాటు గుండనపల్లిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని లబ్ధిదారులకు కానుకలు ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారని తెలిపారు. గత 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఒక్క ఇల్లు కట్టించిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. బి ఆర్ ఎస్ పాలనలో ప్రజలు ఆరిగోశపడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇల్లు కట్టించాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి విడతగా బోయినపల్లి మండలంలో 800 పైగా ఇండ్లు నిర్మించామని తెలిపారు. రెండో విడత లో కూడా ఎవరైనా ఇల్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని మధ్యలో ఆగిపోయిన ఇళ్ల కు కూడా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని అన్నారు. అలాగే రెండు ప్రభుత్వ వచ్చి రెండున్నర ఏళ్లలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నమని అన్నారు. మహిళలకు బస్సు ప్రయాణం, సన్న బియ్యం, 200 యూనిట్లు ఉచిత కరెంటు, 500 రూపాయల సిలిండర్లతోపాటు అనేక పథకాలు ప్రవేశపెడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ శ్రీధర్, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సేస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన సువీన్ యాదవ్, సర్పంచ్ నల్లమోహన్, ఉయ్యాల శ్రీనివాస్, కొప్పుల లావణ్య నగేష్, బోయినపల్లి ఉప సర్పంచ్ మెరుపుల చందన జలంధర్ లతో పాటు ఆయ గ్రామాల సర్పంచులు, జిల్లా స్థాయి అధికారులు ,మండల అధికారులు నాయకులు పాల్గొన్నారు.



## సొంతింటి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు

**గ్రామ సర్పంచ్ ఏగీత పద్మ కుమార్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం**

జమ్మికుంట, జూన్ 1 (వాయిస్ టుడే): పేద కుటుంబాల సొంతింటి కలలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం మరో కుటుంబానికి ఆనందాన్ని అందించింది. పెద్దంపల్లి గ్రామానికి చెందిన దొడ్డే నర్సమ్మ పేరుపై మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు. అనంతరం గృహప్రవేశ వేడుకను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు. సొంత ఇంటి కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూసిన కుటుంబాలకు ఈ పథకం వరంలా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నర్సమ్మ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏగీత పద్మ కుమార్, ఉపసర్పంచ్ నాగరాజు, కార్యదర్శి ప్రదీప్, వార్డు సభ్యులు మారపల్లి రాజయ్య ,దొడ్డే లావణ్య, గణపతి, అఖిల, తిరుమల, రాజేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 33 ఫిర్యాదులు స్వీకరణ: ఎస్పీ మహేష్ బి.గితే**

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ 01 (వాయిస్ టుడే): ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 33 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖ పై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదవారి సొంతింటి కల నెరవేరుతుంది

**వైద్యుల అంజన్ కుమార్**



కరీంనగర్, జూన్ 01(వాయిస్ టుడే): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ మల్కాపూర్‌లో ఇందిరమ్మ గృహప్రవేశాల కార్యక్రమాన్ని కార్పొరేటర్, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నది అన్నారు.ఇందిరమ్మ రాజ్యం – ఇంటింటా సౌభాగ్యం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల్లో సంతోషాన్ని నింపుతోంది. ఇందిరమ్మ ఇండ్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్ సర్వీస్,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రాబోయే రోజుల్లో కూడా ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి,మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కాంతాల జగన్ రెడ్డి, బొమ్మ ఈశ్వర్ గౌడ్,కాశీపాక శంకర్,గొర్రె పోచమల్లు,తోర్తి మహేష్,కాసరపు ఎల్లగౌడ్,బొమ్మ సత్యం,దేవునూరి శంకర్, కొక్కు సందీప్,గోనే హరీష్,జక్కు సత్తవ్వ, గంట రమ,అనుమల్ల నర్సయ్య పాల్గొన్నారు.




## రైతులపై అక్రమ కేసుల వెనుక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**

కరీంనగర్, జూన్ 01(వాయిస్ టుడే): రైతులపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అక్రమ కేసులు నమోదు చేయిస్తూ వారిని ఏడిపిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. రైతు ప్రభుత్వం అంటే రైతులపై కేసులు పెట్టడమేనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.చొప్పదండి ఎమ్మెల్యే సత్యం రైతుల మీద పగపడుతున్నారు అని ఆరోపించారు. దమ్ముంటే కొనుగోలుపై చర్చకు రావాలనీ ఎమ్మెల్యే సత్యంకు సవాల్ విసిరారు.పగలు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తే రైతులు నిలదీస్తారని రాత్రి వేళ దొంగల్లాగా వచ్చి కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్నారనీ ఆరోపించారు.దమ్ముంటే నాపై కేసు పెట్టండి,కానీ ఏమి తెలియని ప్రజలకు అన్నం అందిస్తున్న రైతులపై కేసులు పెట్టకండనీ పోలీసులకు విజ్ఞప్తి చేశారు.ధాన్యం కొనుగోలు చేయమని విజ్ఞప్తి చేసే రైతులను ఎమ్మెల్యే బెదిరింపులకు గురి చేస్తున్నారని,రౌడీ లాగ వ్యవహరిస్తున్నారనీ ఆరోపించారు.అన్నాడి దామోదర్ రెడ్డి,మహిపాల్ అనే రైతులపై కేసులు నమోదు చేశారు.8 మంది పై అక్రమ కేసులు పెట్టారనీ ఆవేదన వ్యక్తం చేసారు.చొప్పదండిలో నియంత పాలన కొనసాగుతుందన్నారు. స్తంబంపల్లి కరుణాకర్ అనే యువకునిపై అక్రమ కేసులు పెట్టీ 14 రోజులు జైల్లో పెట్టారని అన్నారు.ఈ సమావేశంలో మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ఇందుర్తి మోయతుమ్మెద వాగుపై శిథిలావస్థలో బ్రిడ్జి

**కరీంనగర్ సిద్దిపేట జిల్లాలను కలిపే మార్గానికి శాశ్వత పరిష్కారం ఎప్పుడు?**

**ప్రజావాణిలో టీఆర్పీ నాయకులు కలెక్టర్‌కు వినతి**

కరీంనగర్, జూన్ 01(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ శివారులో మోయతుమ్మెద వాగుపై నిర్మించబడి ఉన్న లో లెవల్ బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని ప్రజలకు ప్రాణాపాయంగా మారిందని,వెంటనే హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి ఆ ప్రాంతవాసులకు శాశ్వత పరిష్కారం కల్పించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ అఖిల్ పాషా పార్టీ శ్రేణులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసారు.అనంతరం మీడియా సమావేశం నిర్వహించి టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూ కరీంనగర్ సిద్దిపేట జిల్లాల సరిహద్దులను కలిపే ఈ మార్గం వేలాది మంది ప్రజలు, రైతులు,విద్యార్థులు,ఉద్యోగులకు కీలక రవాణా మార్గమని అన్నారు.ప్రతి వర్షాకాలంలో మోయతుమ్మెద వాగులో వరద నీరు ప్రవహించడంతో లో లెవల్ బ్రిడ్జి పూర్తిగా మునిగిపోతూ రాకపోకలు నిలిచిపోతున్నాయని తెలిపారు.గత ఏడాది వర్షాకాలంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ఈ బ్రిడ్జిని సందర్శించి,నూతన బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని,ఏడాది గడిచినా ఎలాంటి పనులు ప్రారంభం కాకపోవడం ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేస్తోందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేసిహై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని,లేనిపక్షంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాలతో,గ్రామస్థులతో కలిసి బ్రిడ్జ్ నిర్మాణ సాధన సమితి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసుకొని ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని,కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అఖిల్ పాషా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, మహిళ జిల్లా అధ్యక్షురాలు రచురి అరుణ దేవి,కార్యదర్శి ఇశ్రత్ శావాలి,జింక లావణ్య,యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీకాంత్, మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకుష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్షత్, టౌన్ ప్రెసిడెంట్ వేణు,ప్రధాన కార్యదర్శి ఎగుర్ల రమేష్, మండలాల అధ్యక్షులు శివరాత్రి మోహన్, బుర్ర అశోక్ నాయకులు మహబూబ్ అలీ,సోన్నాయిల భరత్ పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ధ్యేయం

**టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్**

మానకొండూర్, జూన్01 (వాయిస్ టుడే):అణగారిన వర్గాలను ఆదుకోవడమే కాకుండా వారి అభ్యున్నతికి పాటుపడటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బేగంపేటలోని ది ప్లాజా హోటల్‌లో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కలలు కన్న సమానత్వ సమాజ నిర్మాణమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.సామాజిక న్యాయం,విద్య,ఉపాధి,ఆర్థిక స్వావలంబన వంటి అంశాల్లో ఎస్సీ వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజాస్వామ్య విలువల బలోపేతం కోసం మనమందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన వసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రాజకీయరంగంలో శాసించే స్థాయికి దళితులు ఎదగాల్సిన అవసరం ఉందని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎస్సీలు జనాభాపరంగా అధికంగా ఉన్నప్పటికీ ఐక్యత లేని కారణంగా ఆధిపత్యాన్ని చెలాయించలేకపోతున్నారని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.12శాతం ఉన్న ముస్లిం మైనార్టీలు ప్రభుత్వాలను శాసిస్తుండగా,17.3 శాతం ఉన్న ఎస్సీలు ఎందుకు శాసించే స్థాయిని ప్రదర్శించ లేకపోతున్నామో,ఎందుకు శక్తివంతులం కాలేకపోతున్నామో ఆత్మావలోకనం చేసుకోవాలన్నారు. ఎస్సీలు సామాజికంగా, రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటునందించాలన్నారు.అన్ని రంగాల్లోనూ మనవారిని ప్రోత్సహించాలని డాక్టర్ కవ్వంపల్లి కోరారు.ఎస్సీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బాధ్యత మనపై ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వ పథకాలు,సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తీసుకు వెళ్లడం ఎంత ముఖ్యమో,కాంగ్రెస్ పార్టీని పటిష్టపర్చడం కూడా అంతే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ నల్ల మోహన్



బోయినపల్లి జూన్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో సర్పంచ్ నల్లమోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒక వరమని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని సొంతింటి కలను సాకారం చేసుకోవాలని సూచించారు. నూతన గృహాన్ని నిర్మించుకున్న కుటుంబ సభ్యులను సర్పంచ్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
తెలుగు దినపత్రిక





## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

### జిల్లా అటవీశాఖ అధికారి సత్యనారాయణ

కరీంనగర్, జూన్ 01(వాయిస్ టుడే): మానవాళి వృక్ష సంపద జీవన గమనంలో చాలా ముఖ్యమైనదని కావున ప్రతి పౌరుడు అడవుల సంరక్షణకు తోడ్పడాలని జిల్లా అటవీశాఖ అధికారి ఎస్ సత్యనారాయణ ప్రజలను కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -99 రోజుల కార్యక్రమం పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా అటవీశాఖ అధికారి కరీంనగర్ ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బందితో బైక్ ర్యాలీ అటవీ శాఖ కార్యలయం ఆవరణ నుండి తెలంగాణ చక్, కలెక్టర్ కార్యాలయం రోడ్,అబేద్కర్ స్టేడియం నుండి బస్టాండ్ మీదుగా అటవీ శాఖ కార్యాలయం వరకు పర్యావరణానికి సంబంధించన సందేశాత్మక పలకలతో (ప్లకార్డ్స్) నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అటవీ క్షేత్రదికారి షేక్ షౌకత్ హుస్సేన్,హుజూరాబాద్ అటవీ క్షేత్రాదికారి బి.లత,ఉప అటవీ క్షేత్రాదికారి జి. శ్రీనివాస్,సిబ్బంది పాల్గొన్నారు.



## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

కరీంనగర్, జూన్ 01(వాయిస్ టుడే): కిసాన్ నగర్ 29 వ డివిజన్ లో సిసి రోడ్డు పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.సుడా రెండేళ్ల ప్రగతి పక్షోత్సవాలలో భాగంగా స్థానిక ప్రజల కోరిక మేరకు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టామని నరేందర్ రెడ్డి అన్నారు.అంతర్గత రోడ్లు గుంతలమై ప్రజలు ఇబ్బందిపడుతున్న రోడ్లను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని అభివృద్ధి చేస్తున్నామని ఈ రెండేళ్లలో అనేక రోడ్లను అభివృద్ధి చేశామని రాబోయే రోజుల్లో ఇంకా అవసరమైన చోట తప్పకుండా అభివృద్ధి పనులు చేపడుతామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఏఈ సతీష్,సోమిడి వేణు ప్రసాద్,కాంపెల్లి కీర్తి కుమార్, కుర్ర పోచయ్య,తోట అంజయ్య, మంద మహేష్,మేరాజ్,అశోక్, సురేష్ పాల్గొన్నారు.




## ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి : కలెక్టర్ చిత్ర మిశ్రా

కరీంనగర్, జూన్ 01(వాయిస్ టుడే):ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం ప్రజావాణికి 188 దరఖాస్తులు వచ్చాయి.ప్రజావాణి కార్యక్రమాన్ని సీఎంఓ అధికారులు పర్యవేక్షిస్తున్నారని సిబ్బంది నిబంధనలు పాటిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీ పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న లోకాయుక్త,ఎన్ హెచ్ఆర్సీతో పాటు కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## ఆర్మీ ఉద్యోగాలు సాధించిన ఎస్ఆర్ఆర్ ఎన్ సి సి కేడెట్లు



కరీంనగర్, జూన్01 (వాయిస్ టుడే): స్థానిక ఎస్ఆర్ఆర్ ప్రభుత్వం ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాలకు చెందిన ఏడుగురు ఎన్సిసి కేడేట్లు ఆర్మీ ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె రామకృష్ణ,ఎన్సిసి అధికారి మేజర్ రేల్ల సంజీవ్ తెలిపారు.కళాశాలకు చెందిన సీనియర్ ఎన్సీసీ కేడెట్లు ఎం శంకర్, పి మధుకర్,సిహెచ్ సిద్ధార్థ,సిహెచ్ జగన్,బి మనోజ్,ఎన్ అరవింద్,ఎస్ ఆదర్శ్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు.గ్రామీణ స్థాయి నుండి ఎస్ ఆర్ ఆర్ కళాశాలకు విచ్చేసి ఎన్సిసిలో క్రమం తప్పకుండా శిక్షణ పొందుతూ ఒకే రిక్రూట్మెంట్లో ఏడుగురు ఎంపికై చరిత్ర సృష్టించినట్టు సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా కళాశాల ఉపన్యాసకులు, అధ్యాపకేతర సిబ్బంది ఉద్యోగాలకు ఎంపికైన క్యాడెట్లను ప్రత్యేకంగా అభినందించారు.

## మండుటెండలో శక్తి సంకల్ప యాత్ర

### బండి సంజయ్ బాగుండాలని కోరుతూ జాతీయవాది పెరుగు వెంకటేశ్వర్లు సైకిల్ యాత్ర

### తిరుపతి నుండి హైదరాబాద్ కు 680 కి.మీల సైకిల్ యాత్ర



కరీంనగర్, జూన్ 01(వాయిస్ టుడే): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను రాజకీయంగా దెబ్బతీసేందుకు జరుగుతున్న కుట్రల నుండి కాపాడటంతోపాటు ఆయనకు మానసిక ప్రశాంతత కల్పించాలని కోరుతూ తిరుపతికి చెందిన 46 ఏళ్ల జాతీయ వాది పెరుగు వెంకటేశ్వర్లు "సైకిల్ యాత్ర" చేపట్టారు.తిరుపతి అలిపిరి వద్ద గంగమ్మకు మొక్కులు చెల్లించుకుని "శక్తి సంకల్ప యాత్ర" పేరుతో గత నెల 25న సైకిల్ యాత్ర ప్రారంభించారు. తిరుపతి మీదుగా మొదలైన సైకిల్ యాత్ర ఒంటిమిట్ట, కడప,నంద్యాల,మైదుకూరు, కర్నూలు మీదుగా తెలంగాణలో అడుగుపెట్టారు.అలంపూర్ మీదుగా పెబ్బేరు,జడ్చర్ల,బాలానగర్,షాద్ నగర్,శంషాబాద్ మీదుగా హైదరాబాద్ చేరుకున్నారు.ప్రతిరోజు సగటున 85 కి.మీల చొప్పున సైకిల్ తొక్కుకుంటూ ఈరోజు హైదరాబాద్ కు చేరుకున్నారు.వాస్తవానికి తిరుపతి నుండి కరీంనగర్ వరకు "శక్తి సంకల్ప యాత్ర" చేపట్టిన పెరుగు వెంకటేశ్వర్లు బండి సంజయ్ కుమార్ హైదరాబాద్ లోనే ఉన్నారని సమాచారం రావడంతో నేరుగా బంజారాహిల్స్ లోని కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాసానికి చేరుకున్నారు.పెరుగు వెంకటేశ్వర్లు సైకిల్ యాత్ర గురించి బీజేపీ కార్యకర్తల నుండి సమాచారం అందుకున్న బండి సంజయ్ పెరుగు వెంకటేశ్వర్లును తన నివాసానికి సాదరంగా ఆహ్వానించారు.తాను జాతీయ వాదినని,జాతీయ వాదులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండాలనే సంకల్పంతో ఈ యాత్ర చేపట్టానని ఈ సందర్భంగా పెరుగు వెంకటేశ్వర్లు సంజయ్ కు తెలిపారు. మండుటెండను లెక్క చేయకుండా జాతీయ వాదులకు అండగా నిలుస్తూ పెరుగు వెంకటేశ్వర్లు చేస్తున్న "శక్తి సంకల్ప యాత్ర" అభినందనీయమన్నారు.అనంతరం పెరుగు వెంకటేశ్వర్లును శాలువాతో సన్మానించడంతోపాటు భోజన ఆతిథ్యమిచ్చారు.ఈ సందర్భంగా పెరుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశం కోసం,ధర్మం కోసం,హిందుత్వం కోసం జాతీయవాది బండి సంజయ్ చేస్తున్న పోరాటాన్ని చూసి ఆయన అభిమానిగా మారానన్నారు. ఇటీవల కాలంలో బండి సంజయ్ పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని చూసి తీవ్ర కలత చెందానని వాపోయారు.

## తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

### మాజీ ఎంపీ నామ



ఖమ్మం, జూన్ 1 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులు, ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా విజయవంతంగా నడిపించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని నామ పేర్కొన్నారు. గాంధీజీ చూపిన అహింసా మార్గంలో సాగిన ఉద్యమాన్ని కేసీఆర్ ప్రజా ఉద్యమంగా మలిచి తెలంగాణ కలను సాకారం చేశారని అన్నారు.




## వార్డు సభ్యులపై దురుసుగా ప్రవర్తించిన సర్పంచ్ సంగీత నర్సింహులుపై చర్యలు తీసుకోవాలి

నర్సాపూర్ (వాయిస్ టుడే) : మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామపంచాయతీలో జరిగిన సాధారణ సమావేశంలో వార్డు సభ్యులు అభివృద్ధి పనులు మరియు ఆదాయం ఖర్చులపై అరా తీయగా సర్పంచ్ వావిలాల సంగీత భర్త నర్సింహులు వార్డు సభ్యులకు చెప్పకుండా తనకు నచ్చిన పనులు చేస్తున్నడంతో సోమవారం నాడు జరిగిన సమావేశంలో వార్డుసభ్యులు సర్పంచిని ప్రశ్నించగా నా ఇష్టం వచ్చినట్లు నేను చేస్తా అడగడానికి మీరెవరు అని దురుసుగా కించపరిచే విధంగా అవమానం పరిచినందుకు సాధారణ సమావేశం నుండి బయటకు వచ్చి గ్రామపంచాయతీ ఎదుట గ్రామపంచాయతీ సభ్యులునిరసన వ్యక్తం చేశారు దురుసుగా ప్రవర్తించిన సర్పంచ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులుమహమ్మద్ గౌస్ పిల్లముల రవి కొన్నాళ్ల శ్రీనివాస్ అరిగే శిరీష సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను ప్రారంభించిన గుండ్ల మా చిన్నూర్ సర్పంచ్ శ్రీహరి

నర్సాపూర్ (వాయిస్ టుడే) నియోజకవర్గంలో హత్నూర.మండలం గుండ్ల మాచునూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులునిర్మాణం , ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పనులను సోమవారం నాడు సర్పంచ్ బి. శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీహరి మాట్లాడుతూ గ్రామంలో ప్రాధాన్యత పరంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పెద్ద చెరువులో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపట్టిన పూడిక తీత పనులతో చెరువు లోతు కావడంతో పాటు ఆ మట్టిని పొలాలలో వేసుకున్నట్లయితే సారవంతం పెరిగే అవకాశం ఉందని అన్నారు. చెరువులో తీసిన పూడిక మట్టిని రైతులు చెరువులో వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గునుకుంట్ల శంకర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ వార్డు సభ్యులు బద్రేశ్, శివకుమార్, మల్లమ్మ, అంకిత ప్రభాకర్, జలీల్, శ్రీశైలం పాల్గొన్నారు.

## బాధ్యులపై చర్య తీసుకోవాలి

### సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్



ఖమ్మం , జూన్ 1 (వాయిస్ టుడే ): ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి అత్యవసర వైద్యం కోసం ఖమ్మం వివిధ ప్రాంతాల నుండి నుండి అనేకమంది పేదలు. అనారోగ్యంతో, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం గవర్నమెంట్ హాస్పటల్ కు వస్తున్న పరిస్థితి ఉన్నది. కానీ ఒక చిన్నారి అనారోగ్యం గురై ఆక్సిజన్ కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులకు రావడం వల్ల వైద్యుల నిర్లక్ష్యం వల్ల చిన్నారి చేయి ని తీసేసిన పరిస్థితి ఉన్నది ఇది సభ్య సమాజం తల దించుకునే విధంగా వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీనిపైన జిల్లాలో ఉన్న పై అధికారులు స్పందించి విచారణ జరిపించి ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం నగర కార్యదర్శి శోభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ వైద్యరంగం అస్తవ్యస్తంగా ఉన్నదని తెలియజేసినారు. వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించి శిశువు చెయ్యి పోవటానికి కారణమైన వైద్యులను సస్పెండ్ చేసి తక్షణమే కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. ఖమ్మం జిల్లా వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన పేద దంపతుల శిశువుని అంగవైకల్యం చేసిన ప్రభుత్వం.తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని ఆ పేద కుటుంబానికి 25 లక్షలు నష్టపరిహారంగా ఇవ్వాలని, పి. శోభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జడ్చర్ల పోలీస్ స్టేషన్లోలో వార్షిక తనిఖీలు నిర్వహించిన ఎస్పీ జానకి



మహబూబ్నగర్ జిల్లా జూన్ 1 (వాయిస్ టుడే) : జడ్చర్ల /జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ సందర్శించి వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న ఎఫ్ఐఆర్ నమోదు విధానం, స్టేషన్ డైరీలు, పెండింగ్ కేసులు, రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్, బీట్ బుక్స్, సీజ్ ప్రాపర్టీ రికార్డులు, వారెంట్ల అమలు, సీసీటీఎన్ఎస్ నమోదు విధానం తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రతి కేసును సమయానుకూలంగా నమోదు చేసి సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, ప్రతి దశలో పారదర్శకత మరియు జవాబుదారీతనం పాటించాలని స్పష్టం చేశారు.

రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, ఐపీఎస్ ఆదేశాలను సిబ్బందికి వివరిస్తూ, నిష్పక్షపాత విధులే పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ వంటి అంశాలను కూడా పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని మర్యాదగా పలకరిస్తూ, వారి సమస్యలను ఓర్పుతో విని చట్టపరమైన సహాయం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ, వారి విధుల నిర్వహణకు సంబంధించిన అంశాలు మరియు వ్యక్తిగత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిగత ఇబ్బందులు ఉన్న సిబ్బంది ప్రతి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నేరుగా తనను కలవవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ కమలాకర్, ఎస్ఐలు జయప్రసాద్, ఖాదర్, అక్షయదీప్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆస్పత్రి తనిఖీ చేసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి

నర్సాపూర్ (వాయిస్ టుడే) : నర్సాపూర్‌లోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్సీ అంజిరెడ్డి సందర్శించారు ఆస్పత్రిలోని సమస్యలను ఆసుపత్రి అంతా కూడా తిరిగి సందర్శించి సమస్యల పైన వైద్య అధికారిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ రోగులకు మంచి వైద్యం సకాలంలో అందించాలని ఆయన ఉన్నారు అంతేకాకుండా అంబులెన్స్ అందుబాటులో ఉంచి వైద్యులకు ఎప్పటికప్పుడు సరియైన సమయంలో వైద్యం అందించేలా చూడాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ బిజెపి నాయకులు వైద్యాధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన జెడ్పీ డిప్యూటీ సీఈవో సప్న లింగాపూర్ సర్పంచ్ మణిదీప్



నర్సాపూర్ (వాయిస్ టుడే) : హత్నూర మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను జడ్పీ డిప్యూటీ సీఈవో సప్న లింగాపూర్ సర్పంచ్ మణిదీప్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాలకు సొంత ఇంటి కలలు సహకారం చేయడంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కీలక పాత్ర పోషిస్తుందని ఆమెతెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు అనంతరం లింగాపూర్ సర్పంచ్ మణిదీప్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కట్టుబడి ఉన్నానని ఆయన తెలిపారు గ్రామ ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో హత్నూర ఎంపీడీవో శంకర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**